

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి 2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్


ఉ॥ 04 : 50




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 27, మార్చి 2023 16 పేజీలు



# పంతుళ్ల.. పోరు బాట

**నడిగూడెం, ప్రభాతవార్త :** సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు మరోసారి పోరుబాట పట్టారు. పెండింగ్ బిల్లుల మంజూరుకై ఈ నెల 24న కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నెల 28న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద మహాధర్నా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఉపాధ్యాయుల వేతనాలు నిబంధనల మేరకు 1వ తేదీన చెల్లించడం లేదు. పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదు. మిగులు బడ్జెట్ రాష్ట్రంలో నాన్ ప్లాన్ కింద చెల్లించబడుతున్న వేతనాలు అందరికీ 1వ తేదీన ఇవ్వకుండా ఒక్కో జిల్లాలో ఒక్కో తేదీన చెల్లిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.

బిల్లుల విడుదలకు ఆందోళనలు

28న యుఎస్‌పిసి మహా ధర్నా

బకాయి వేతనాల విడుదలకు డిమాండ్

2 లో..



## దేశానికే తెలంగాణ రోల్ మోడల్

### సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు

### విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**తిప్పర్తి, మార్చి 26, ప్రభాతవార్త :** దేశానికే తెలంగాణ రోల్ మోడల్ అని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన బిఆర్‌ఎస్ ఖాయమని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి ఎంఎల్‌సి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మిర్యాల గూడ పట్టణంలోని 2లో...

# నల్లగొండపై... కామ్రేడ్స్ పట్టు

**శాలిగౌరారం, ప్రభాతవార్త**

అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు రావు. సిట్టింగ్‌లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే రెండుసార్లు స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం సహకారంతోనే బిఆర్‌ఎస్ గెలిచిందని బాహాటంగా చెప్పుకుంటున్నారు. మునుగోడు పొత్తుతో అంతకు ముందు వామపక్షాలపై ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్ పార్టీ నేతలకు ఉన్న చిన్న చూపు తొలగిపోయింది. గతంలో తోక పార్టీలుగా ప్రకటించిన ముఖ్యమంత్రి మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా నెత్తికి ఎత్తుకున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్‌ఎస్, వామపక్ష పార్టీల మధ్య ఎన్నికల పొత్తుపై అవగాహన ఉంటుందనే అభిప్రాయాన్ని అటు బిఆర్‌ఎస్, ఇటు వామపక్ష నేతలు ప్రకటిస్తున్నారు. కేంద్రంలోని మతతత్వ పార్టీని ఓడించేందుకు ఎవరితోనైనా చేతులు కలిపేందుకు తాము సిద్ధమని వామపక్ష నేతలు స్పష్టం చేసు_్తన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల జన చైతన్య యాత్ర పేరిట ప్రజల వద్దకు వెళ్తూ బిజెపికి వ్యతిరేకంగా కెసిఆర్‌కు ధైర్యంగా

బిఆర్ఎస్ పొత్తులో కామ్రేడ్లు కోరే సీట్లు ఇవే

ఇప్పటికే క్షేత్ర స్థాయి ప్రచారం

సిట్టింగ్‌లంతా తమకే టికెట్ వస్తుందని ధీమా

టిక్కెట్ వస్తే సరి లేదంటే ఇతర పార్టీలోకి జంపు

పావులు కదుపుతున్న ఆశావహులు

2 లో..






2లో...

## సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

దేశానికి రోల్ మోడల్ తెలంగాణ

మిర్యాలగూడలో బిఆర్‌ఎస్‌దే హాట్రిక్

ఆత్మీయ సమ్మేళనానికి ఉత్సాహంగా తరలివచ్చిన కార్యకర్తలు

**వేములపల్లి మార్చి 26 అక్షరదీక్ష:** సబ్బండ వర్గాలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలిచి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని అభివృద్ధి సంక్షేమ పథకాలు మిర్యాలగూడలో బిఆర్‌ఎస్ పార్టీకి హాట్రిక్ విజయం

# పంతుళ్ల పోరు బాట

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎంతో మంది ఉపాధ్యాయులు బ్యాంకు లోన్లు తీసుకున్నారు. సకాలంలో చెల్లించలేక ఫెనాల్టీలు, అధిక వడ్డీలు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. జీపిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ చెల్లించబడక నెలల తరబడి ఎదురు చూడక తప్పడం లేదు. లోన్ల మంజూరుకు ఐదు నుండి పది నెలల సమయం పడుతుంది. కొందరికి ఏడాది దాటినా ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. మరి కొందరికి రుణాలు మంజూరు అయినట్లు చూపిస్తుండగా డబ్బులు చేతికి అందక ఇబ్బందులు పడుతున్నారు. జిపిఎఫ్ మంజూరు చేయబడిన వెంటనే అభ్యర్థుల ఖాతాల నుండి తగ్గిస్తున్నారు. సంబంధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడానికి పట్టే కాలానికి వడ్డీ నష్టపోవాల్సి వస్తుంది. జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ మాత్రమే కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాల బిల్లులను ఆర్థిక సంవత్సరం ముగిసే లోపే క్లియర్ చేయాల్సి ఉంటుంది. మెడికల్ రీఎంబర్స్ మెంట్, సరెండర్ లీవులు, సప్లిమెంటరీ బిల్లులు ఏమీ మంజూరు కావడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లో వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెండింగ్ బిల్లుల విడుదల కోసం నిత్యం ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారు. కొందరు రాష్ట్ర సచివాలయం వరకు వెళ్తున్నారు. బిల్లుల చెల్లింపులో క్రమపద్ధతి ఉండడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఆర్థిక సంవత్సరం గడువు మార్చి 31లోపు చెల్లింపులు కాకపోతే బిల్లులన్నీ చెల్లకుండా పోతాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తిరిగి కొత్త ఆర్థిక సంవత్సరంలో గత సంవత్సరం మాదిరిగానే బిల్లులను రీవాలిడేట్ చేయించుకోవాల్సి ఉంటుంది. లేదా అవే బిల్లులను కొత్తగా రీసబ్మిట్ చేయాల్సి ఉంటుంది. మరో వారం రోజుల్లో 2022-23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నప్పటికీ పెండింగ్‌లో ఉన్న వివిధ బిల్లులు ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ కాక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే బిల్లులకు వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు పోరుబాట పట్టారు. ట్రెజరీలలో పాస్ కాబడి ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక బిల్లులకు నిధులు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఎయిడెడ్, కాంట్రాక్టు, గౌరవ అధ్యాపకుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలంటున్నారు. ప్రభుత్వ కళాశాలలకు రీపాట్రియేట్ చేయబడిన ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులకు గత ఆరు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నందున వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు ఈ నెల 20న పోరాట కమిటీ నాయకులు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం కూడా అందజేశారు. నిధులు విడుదల చేయకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదు. 2021 ఏప్రిల్, మే నెలల పిఆర్‌సి బకాయిలు 18 వాయిదాలలో విడుదల చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి 10 మాసాలు గడిచినా కేవలం 3/4 వాయిదాలు మాత్రమే విడుదల అయ్యాయని పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులకు 2021 జూన్ నుండి అక్టోబర్ వరకు చెల్లించాల్సిన పిఆర్‌సి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. నెలల తరబడి ఆర్థికశాఖ ఆమోదానికై ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నిధులు విడుదల చేయకపోతే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రికి కూడా వినతిపత్రాలు అందజేశారు.

# నల్లగొండపై కామ్రేడ్ల పట్టు

**(మొదటి పేజీ తరువాయి..)**

నిలబడుతున్నారు. కాబట్టే కలిసి నడుస్తున్నామని వామపక్ష నేతలు చెబుతున్నారు. నల్లగొండ జిల్లాలో నకిరేకల్, నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు అసెంబ్లీ స్థానాలపై కామ్రేడ్లు గట్టి పట్టు పడుతున్నారు. ఐదు టికెట్లు అడుగుతారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నకిరేకల్ నియోజకవర్గం కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరు ఉంది. 1957లో నకిరేకల్ నియోజకవర్గం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరిగాయి. 8 సార్లు సిపిఎం విజయం సాధించగా కాంగ్రెస్ మూడుసార్లు, ఒకసారి బిఆర్‌ఎస్ విజయం సాధించాయి. ఇక్కడ నర్రా రాఘవరెడ్డి ఏకదాటిగా ఆరుసార్లు గెలుపొందారు. ఇక్కడ కూడా ఆశావహులు ఎక్కువగానే ఉన్నట్లు సమాచారం. మునుగోడు నియోజకవర్గం 1967లో ఏర్పడింది. ఇప్పటి వరకు 12 సార్లు ఎన్నికలు జరిగితే ఆరుసార్లు కాంగ్రెస్, ఐదు సార్లు సీపీఐ, ఒక్కసారి బిఆర్‌ఎస్ గెలిచాయి. ఇక్కడ నుండి పల్లా వెంకట్‌రెడ్డి టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. మొత్తంగా ఇక్కడ కాంగ్రెస్, సిపిఐ పార్టీలే ప్రధానంగా నిలిచాయని చెప్పుకోవచ్చు. మిర్యాలగూడ నుండి ఏర్పాటు నుండి ఇప్పటి వరకు 13 సార్లు ఎన్నికలు జరగగా ఐదుసార్లు కాంగ్రెస్ విజయం సాధించగా ఐదు సార్లు సిపిఎం, ఒక్కసారి బిఆర్‌ఎస్ పార్టీ గెలిచాయి. ఇక్కడ కూడా ప్రధాన పార్టీలుగా కాంగ్రెస్, సీపీఎం నిలిచాయని తెలుస్తుంది. మిర్యాలగూడ నుండి జూలకంటి రంగారెడ్డి టిక్కెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. నల్లగొండ నియోజకవర్గం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరగగా ఏడు సార్లు కాంగ్రెస్, మూడు సార్లు టిడిపి, రెండు సార్లు సిపిఎం, ఒక్కసారి ఇండిపెండెంట్, ఒక్కసారి బిఆర్‌ఎస్ పార్టీ గెలుపొందాయి. ఇక్కడ నంద్యాల నర్సింహారెడ్డి, మల్లు స్వరాజ్యం కుటుంబం నుండి కూడా టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. దేవరకొండ నియోజకవర్గం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరగగా ఏడుసార్లు సిపిఐ, ఆరుసార్లు కాంగ్రెస్, ఒక్కసారి బిఆర్‌ఎస్ పార్టీ గెలిచింది. ఇక్కడ కూడా ఆశావహులు ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తుంది. ప్రతి నియోజకవర్గంలో సిపిఐ, సిపిఎంకు తక్కువ తక్కువగా పది వేల మంది ఖచ్చితమైన నిఖార్సైన ఓటర్లు కమ్యూనిస్టులకు ఉన్నారు. మరికొన్ని నియోజకవర్గాలలో బలమైన క్యాడర్ ఉన్నది. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకత్వం ఉన్నది. ఉప ఎన్నిక తరువాత బిఆర్‌ఎస్‌కు వామపక్షాలతో ఎన్నికల పొత్తు అవసరమనే అనివార్యత ఏర్పడింది. మునుగోడులో చావు తప్పి కన్నులొట్టబోయినట్లుగా 10 వేల మెజార్టీతో బిఆర్‌ఎస్ అభ్యర్థి గెలిచిన విషయం అందరికీ తెలిసిందే. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో వామపక్షాల ప్రభావం ఉంది. స్వతహాగా గెలిచే సత్తా లేనప్పటికీ గెలిపించే సత్తా మాత్రం సిపిఐ, సీపీఎంలకు ఉన్నది. అవసరమైతే ఓడించే సత్తా కూడా వామపక్షాలకు ఉంది. బిఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్ వస్తుందా లేదా కామ్రేడ్‌లతో కుదుర్చుకున్న పొత్తులో వదులుకుంటారా అనేది వేచి చూడాల్సిందే.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఖాయమని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి ఎంఎల్‌సి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేములపల్లి మండల బిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి స్థానిక నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. కార్యకర్తలు నిత్యం ప్రజల మధ్య ఉంటూ బిఆర్‌ఎస్‌ను బలమైన శక్తిగా తీర్చిదిదే ్దదుకు కృషి చేయాలన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కేవలం అధికారం కోసం పాకులాడుతున్నాయి తప్ప తెలంగాణ అభివృద్ధి కోసం కాదన్నారు. ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన మిర్యాలగూడ నియోజకవర్గం నేడు అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున రూ.1.785కోట్ల నిధులు తీసుకొని వచ్చి పల్లెపట్నం తేడా లేకుండా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. రూ.30వేలకోట్లతో దేశంలోనే అతిపెద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను దామరచర్ల మండలంలో నిర్మిస్తున్నామని ఇది ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కేంద్రమవుతుందన్నారు. రూ.వెయ్యి కోట్లతో నియోజకవర్గ పరిధిలో 5లిఫ్టులను ఏర్పాటుచేసి సాగునీటి వసతి కల్పించనున్నట్లు తెలిపారు. రూ.56కోట్లతో 12చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కార్యకర్తలను కంటికి రెప్పలాకాపాడుకుంటానన్నారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, యువనేత ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మాలి ధర్మపాల్ రెడ్డి, అన్నబిమోజు నాగార్జునచారి, వేములపల్లి జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, అనిరెడ్డి నాగలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, చెర్కుపల్లి కృష్ణవేణి సుమన్; అంకెపాక రాజు, సైదులు, దొంతిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు సీనియర్ నాయకులు పేరాలా కృపాకర్ రావు, కట్టా మల్లేష్‌గౌడ్, రాజగోపాల్ రావు, మాలి శంకర్‌రెడ్డి, చింతకాలయ వీరేందర్, కోలా పాపయ్య, ఎల్లపల్లి వెంకటేశ్; పుట్టల భాస్కర్, దైద జాన్సన్, ఉగ్గే మునీశ్వర్, నగవెళ్లి శంకర్, దైద జాన్సన్‌లతోపాటు బిఆర్‌ఎస్ మండల పార్టీ, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తెలంగాణ రోల్ మోడల్

**(మొదటి పేజీ తరువాయి..)**

బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జి కడియం శ్రీహరిలు పాల్గొన్న జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శాసన సభ్యులు రవీంద్రనాయక్ తుంగతుర్తి శాసనసభ్యులు గాధరి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలి అంటూ మోడి సర్కార్ రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి వెల్లడించారు. కేంద్రం మాట విననందుకు రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన రూ. 30వేల కోట్లు మంజూరిని అడ్డుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. అటువంటి బిజెపి, కాంగ్రెస్ పార్టీలను గ్రామాల్లోకి వస్తే నిలదియ్యాలని ఆయన పిలుపునిచ్చారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని తిప్పర్తి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బిఆర్‌ఎస్ ఆత్మీయ సదస్సుకు మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్థానిక శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ ఇంచార్జి శాసనమండలి సభ్యులు కడియం శ్రీహరి, జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షుడు శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం



ఈడి, సిబిఐ, ఐటి వంటి సంస్థలను ఊర కుక్కల్లా ఉసి గొల్పుతున్నారని ఆయన విరుచుకపడ్డారు. అసత్య ఆరోపణలు, అబద్దాలు ప్రచారం చేస్తున్న బిజెపి పాలకులు తెలంగాణలో అభివృద్ధి నిరోదకులుగా మారారని ఆయన మండిపడ్డారు. నల్లగొండ నియోజకవర్గ పరిధిలో స్థానిక శాసన సభ్యులు కంచర్లభూపాల్‌రెడ్డి శాసన సభ్యులుగా ఎన్నికయ్యాకే అభివృద్ధి మొదలైందన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లు ఎన్నికల వేళ ఊళ్ళోకి వచ్చి మాయ మాటలతో ఊరేగాలని చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అటువంటి పార్టీల నేతల ఏ మొహం పెట్టుకుని వస్తున్నారంటూ ఆయన నిలదీశారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతుబంధు పథకం కింద ముఖ్యమంత్రి కేసిఆర్ సాలీనా ఎకరాకు అందిస్తున్న రూ. 10వేలను రూ. 20వేలకు పెంచుతరా? కళ్యాణలక్ష్మి / షాదిముబారక్‌లకు అందించే మొత్తాన్ని రెట్టింపు చేస్తారా అంటూ ఆయా పార్టీల నేతలను గ్రామాల్లో నిలదియ్యాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి పాలిత రాష్ట్రాలలో సంక్షేమ పథకాల ఊసే ఉండదని అటువంటి పార్టీలకు చోటు కల్పించొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిఆర్‌ఎస్ విజయ దుందిబి మోగిస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాలలో గులాబీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, బిఆర్‌ఎస్ పార్టీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు చీర పంకజ్ యాదవ్, కల్లుగీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బొర్రా సుధాకర్, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు పల్‌రెడ్డిరవీందర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి మండల రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, వైస్ ఎంపిపిలు ఏనుగు వెంకట్‌రెడ్డి, సూదిరెడ్డిసుమలత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ రొట్టెల రమేష్, మండలపార్టీ కార్యదర్శి వనపర్తినాగేశ్వరరావు, కందిమల్ల నరేందర్‌రెడ్డి, రైతుబంధు జిల్లా కమిటి సభ్యురాలు వనపర్తిజ్యోతి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కొండ్రస్వరూప, కంచర్ల విజయ, మహేశ్వరి అనుబంధ సంఘాల కమిటిలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

*మునగాల, మార్చి 26 ప్రభాతవార్త*



స్థానిక న్యూ ప్రజ్ఞ పాఠశాలలో ఆదివారం శ్రీ మురళీకృష్ణ యాదవ సంఘం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ, గంగమ్మ గుడి నిర్మాణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మురళీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుగా గడ్డం వెంకటేశ్వర్లు యాదవ్, కార్యదర్శిగా జంగిలి గోపి యాదవ్, కోశాధికారిగా గడ్డం అజయ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా గడ్డం వినోద్ యాదవ్, గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా గడ్డం వెంకన్న యాదవ్, కార్యదర్శి దాసరి గోపి యాదవ్‌లతో పాటు పూర్తి కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముంతా కృష్ణ, నలమాద వెంకటేష్, గడ్డం విజయ్, వేల్పుల కృష్ణ, మహేష్, శేఖర్, నాగార్జున, వీరబోయిన రాములు, లేళ్ల లింగయ్య, దాసరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరస్వామి ఆలయానికి విరాళం

*కోదాడ రూరల్, మార్చి 26 ప్రభాతవార్త*



గౌడ కులస్తులు ఐకమత్యంతో గ్రామంలో కంఠమహేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమని కంఠ మహేశ్వరస్వామి దేవాలయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఎఎస్ఐ నారగాని శంకర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కంఠ మహేశ్వరస్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి దేవాలయ నిర్మాణంపై కమిటీ వారికి సూచనలు చేశారు. దేవాలయంలో విగ్రహ స్థాపనకు రూ. 1.50 లక్షలు విరాళం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గీత కార్మికుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వరస్వామి ఆశీస్సులతో కులస్తులు సుఖసంతోషాలతో ఉండాలని అభిలాషించారు. ఇప్పటి వరకు 160 దేవాలయాలకు విగ్రహాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ నాగయ్యగౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బూర శ్రీనివాసరావుగౌడ్, గౌడ సంఘం పాలకవర్గ సభ్యులు, గౌడ పెద్దలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

*కోదాడ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త*




మహిళా ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత ఉత్సవ్‌లో భాగంగా ఆదివారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనవర్తి శిరీష లక్ష్మీనారాయణ పాల్గొని మెప్మా, మున్సిపల్ సిబ్బందితో పట్టణ పరిశుభ్రత మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయవద్దని, తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీకి చెందిన స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడవద్దన్నారు. బహిరంగ మల, మూత్ర విసర్జన చేయవద్దని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో దేశంలోనే కోదాడ పురపాలక సంఘాన్ని మెరుగైన స్థానంలో ఉంచాలని కోరారు. పట్టణ ప్రజలందరి సహకారంతోనే దీన్ని సాధించగలమని, పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఈఈ భవాని, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలే బిఆర్‌ఎస్ పార్టీకి బలం :ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*నడిగూడెం, మార్చి 26 ప్రభాతవార్త*

ఊరూరా అభివృద్ధి, గడప గడపకు ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామంలో మండల బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం దేశానికి శ్రీరామరక్ష అన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్‌ఎస్ కార్యకర్తలకు



ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బిఆర్‌ఎస్, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా మారాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 20 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ముందుగా గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరించి కార్యకర్తల్లో నూతనోత్సవాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు చంద్రయ్య, దేవబత్తిని వెంకట నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కాసాని వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజుష్, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, నాయకులు పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, దేవబత్తిని సురేష్, వెంకటరెడ్డి, నూకపంగు ఈదయ్య, వెంకన్న, ఉపసర్పంచ్ ప్రమీల సంజీవరెడ్డి, బిఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా పార్టీ నాయకులు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు ఘన స్వాగతం పలికారు.

## మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

*నడిగూడెం, మార్చి 26 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోదాడ నియోజకవర్గ బిఆర్‌ఎస్ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి జిఎంఆర్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆకుపాముల గ్రామ శివారులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన నేలమర్రి వినోద, తుమ్మల ధనమ్మ భౌతికకాయాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన చెందిన మృతుల కుటుంబాలకు మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో దళిత బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. జిఎంఆర్ సంస్థ రోడ్డు నిర్వహణలో మరిన్ని జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలు సంభవించకుండా తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనసూయమ్మ, బూతుకూరి వెంకటరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ చిన్న కోటిరెడ్డి, అనంతుల



మహేష్, శేషారెడ్డి, దున్నా ప్రవీణ్, మారెడ్డి వెంకట్‌రెడ్డి, గాంధీ, రామకృష్ణ, మహ్మద్ రఫీ, నోసిన రవి, విప్పల నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ మందుల శ్రీనివాస్, ఏనుగుల రామారావు, మునగా గోవిందు, నేలమర్రి బక్కయ్య తదితరలు ఉన్నారు.

## బిసీలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత టిడిపిదే

*నడిగూడెం, మార్చి 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షుడు వట్టెలా లింగయ్య, కొల్లు రామారావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. బడుగు బలహీనవర్గాల్లో రాజకీయ చైతన్యం, బీసీలకు రాజ్యాధికారం, రిజర్వేషన్లు కల్పించిన ఘనత టిడిపిదేనన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా అమలు చేసి అన్ని వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేసిందన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందించడం లేదని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ ఊసే లేదన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను అప్పుల రాష్ట్రంగా మారిందని, కనీసం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వలేని దుస్థితికి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కన్వీనర్ సాతులూరి గురవయ్య, జనమ ేని కృష్ణారావు, కొల్లు నర్సయ్య, వివేక్, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ మంజూరుకు డిమాండ్

*నడిగూడెం, మార్చి 26 ప్రభాతవార్త*



షాదీముబారక్ పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు గాను ధరఖాస్తులు చేసుకుని సంవత్సర కాలం గడిచినా నేటికీ ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేయలేదని మైనార్టీ నాయకులు మస్తాన్ అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో ఆదివారం జరిగిన మండల మైనార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సుమారు 30 మంది ధరఖాస్తులు చేసుకుని షాదీముబారక్ చెక్కుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. మంజూరు కాకపోవడంతో పలుమార్లు అధికారులకు విన్నవించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే షాదీముబారక్ చెక్కుల పంపిణీకి బడ్జెట్ మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన అంజి యాదవ్

*మునగాల, మార్చి 26 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన యల్లావుల శ్రీకాంత్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ బిసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ శ్రీకాంత్ యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. భాదిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

## జనగాం మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



**ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:**
జనగామ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పెంబర్తి గ్రామానికి చెందిన బాల్దే సిద్ధి లింగం ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం జనగాం బీరప్ప గుడి ఆవరణం వద్ద ఆలేరు మున్సిపాలిటి 6వ వార్డుకు చెందిన బహదూర్ పేటకు చెందిన కురుమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కుళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో చైర్మన్‌ను పూలబొకేతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. చైర్మన్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పూజారి కుళ్ల శ్రీనివాస్, కుళ్ల పెద్ద సిద్దులు, వట్టిపల్లి సిద్ధిరాజు, వట్టిపల్లి శ్రీనివాస్, కుండే సంపత్, వస్పరి బాలయ్య, పల్లె మహేస్, రాయపురం శేఖర్, పాల్గొన్నారు.

## మిర్యాల పంచాయతీకి జాతీయ అవార్డు

**నూతనకల్, మార్చి 26, ప్రభాతవార్త:**



మిర్యాల గ్రామపంచాయితీకి జిల్లా స్థాయిలో స్వయం సమృద్ధితో కూడిన మౌలిక సదుపాయాలలో అనే కేటగిరిలో ప్రథమ స్థానంలో ఉత్తమ గ్రామపంచాయితీ పురస్కారానికి ఎంపికైంది విద్యుత్‌శాఖ మంత్రి వర్యులు జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, జెడ్‌పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావు చేతుల మీదుగా ఆదివారం నల్గొండలో సర్పంచ్ కనకటి సునీత వెంకన్నలు అవార్డు స్వీకరించారు. సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని, మునుముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌చైర్‌పర్సన్ దీపిక యుగేందర్‌రావు, ఎంపీడీఓ ఇందిరా, కార్యదర్శి అనిల్ ఉపసర్పంచ్ మన్యం రమేష్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

**అర్వపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**



అర్వపల్లిలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ కోరారు. ఆదివారం ఉయ్యాలవాడ, కుంచమర్తి గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రామశాఖల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, కుంచమర్తి గ్రామ శాఖ అద్యక్షులు దుబ్బాక యల్లం రాజు, తోట్ల శ్రీను, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అధికారంలోకి వస్తేనే కొత్త రేషన్ కార్డులు

**పెన్‌పహాడ్, మార్చి 26, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో బీజేపీ అదికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందిస్తామని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వ రరావు అన్నారు. ఆదివారం సింగారెడ్డి పాలెం, మహ్మదా పురం గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంపును ప్రారం భించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ పతకంలో చేరి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్య భీమా పొందాలని గత తొమ్మిది సంవత్సరాల నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో నిరుపేదల సంక్షేమ పథకాలు అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే అందరికి ఉచిత వైద్య, వైద్యం అందుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు పోకల రాములు, నాయకులు చెన్ను రమణారెడ్డి, మదు, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాలొన్నారు.

## కొలనుపాక పంచాయతీకి జాతీయ అవార్డు

**ఆలేరు:** కొలనుపాక గ్రామపంచాయితీకి జిల్లా స్థాయిలో సామాజిక న్యాయంగా, సురక్షిత గ్రామం అనే కేటగిరిలో ప్రథమ స్తానంలో ఉత్తమ గ్రామపంచాయితీ పురస్కారానికి ఎంపికైంది. మంత్రి జగదీష్‌రెడ్డి ఆదివారం నల్గొండలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి అవార్డు స్వీకరించారు. సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మునుముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**
తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని వివేకానంద విద్యామందిర్ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం శుభమస్తు ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలిసి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఇప్పటి స్థాయిలో పోల్చుకుంటూ ఆటపాటలతో అలరించారు. ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని శాలువాలతో సన్మానించారు. అప్పటి విద్యార్థి ఇప్పుడు లెక్చరర్ అయిన మూల నవీన్‌రెడ్డి, మంచాల నవీన్, మహమ్మద్ వలి పాష, మామిడాల రాజేష్, వేణు, నాగమల్లేష్, సమ్మయ్యలు నిర్వహించారు.

## సూర్యక్షేత్రంలో మహాసౌరయాగం

**అర్వపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారు జామున స్వామివారికి అభిషేకం, అలంకరణ నిర్వహించారు. అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలి



**అర్వపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:**
అర్వపల్లిలో జరిగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలని జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని రామన్నగూడెం, సీతారాంపురం, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆత్మయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బైరబోయిన సునీతరామలింగయ్య, రమావత్ పీరమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు ఓర్పు వెంకన్న, అరిగే వెంకన్న, అరిగే వెంకన్న, ఎస్‌సీ సెల్ మండల అద్యక్షులు పొట్టేపాక సైదులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి మురళి, మాజీ ఎంపీటీసీ రేఖల సైదులు, కోఆప్షన్ సభ్యులు హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:**
బీఆర్‌ఎస్ పార్టీ ఏప్రిల్ 2న జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక కమలమ్మ జనార్ధన్ పంక్షన్ హాల్లో పుట్ట మల్లేష్ అధ్యక్షతన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంకు ఏర్పాటు చేసి సమావేశంకు పల్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా మోటకొండూరు జెడ్‌పీటీసీ పల్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు అద్యక్షులు ప్రధాన కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శులు బాధ్యత తీసుకొని బారీ జన సమీకరణతో విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ మొగులగాని మల్లేషం, మాజీ జెడ్‌పీటీసీ బొట్ల పరమేశ్వర్‌లు బేతి రాములు, రాయపురం నర్సింహులు కందుల శ్రీకాంత్, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, దాసి సంతోష్, పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, యూత్ పూల శ్రవణ్, ఎస్‌కే మహమ్మద్, పల్లె మహేస్, జింకల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సాంబశివుని వర్ధంతి



**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మావోయిస్టు రాష్ట్ర మాజీ కార్యదర్శి టిఆర్‌ఎస్ పోలీట్ బ్యూరో సభ్యులు కొనపురి సాంబశివుడి 12వ వర్థంతిని సాంబశివుని అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాములు విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, యాదవ సంఘం మండల గౌరవ అధ్యక్షులు కడెం మల్లయ్య, పట్టణ అధ్యక్షులు పయ్యంల వెంకన్న, యాదవ జాగృతి సంఘం జిల్లా అధ్యక్షులు దయా యాదవ్, పత్తెపురం యాదగిరి, పరమేష్, మల్లయ్య, సైదులు, కిరణ్, లింగన్న, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు చెల్లించాలని అభ్యర్థన

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో 2022-23 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పై అధికారుల నుండి మరియు జిల్లా అధికారుల నుండి టార్గెట్ ప్రకారం 42 లక్షలు వసూళ్లు చేయాల్సిందిగా తిరుమలగిరి పురపాలక సంఘం అధికారులకు ఒత్తిడి రావడం చేత ఇంటి పన్నుల వసూళ్లపై ఇంటి పన్నుల ఎగవేతదారులకు దండం పెడుతూ ఇంటి పన్నులు చెల్లించవలసిందిగా మర్యాదపూర్వకంగా కోరారు. లేనిచో పురపాలక సంఘం చట్టం ప్రకారం మీ ఇంటి యొక్క నల్లా కనెక్షన్ తొలగించి, మీ ఇంటిని జప్తు చేయబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు



**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**
మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్యపడొద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. ఆదివారం తొండ గ్రామంలో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వ స్తుందని చెప్పారు. నియంత పాలనను అంతమొందించడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు సుదర్శన్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకు లు భూతం లింగయ్య ఆధ్వర్యంలో వంద మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరవింద్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, స్థానిక వార్డు మెంబర్లు నర్సయ్య, వెంకన్న, ఎల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగయ్య, వెంకన్న, కిష్టయ్య, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలి

**ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:**
యువత స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని శంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం ప్రకాష్ గార్డెన్ సమీపంలో జాతీయ రహదారిపై రిపోర్టర్ ఆరే భాను ప్రసాద్ గౌడ్ నూతన టీ వరల్డ్ షాపును ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గజం సంతోష్‌కుమార్, ఆరె పోశెట్టి సముద్రాల కల్పన, ఎల్లంల శ్రీదర్‌రెడ్డి, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, పంజల గోవర్దన్‌రెడ్డి, దడిగే రమేస్, ఆలేటి విజయేంద్ర, అరె సిద్దయ్య, సీసా సాయి, చిక్క శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంకు ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు

*నడిగూడెం, మార్చి 26 (ప్రభాతవార్త)*

మండలంలోని సిరిపురం గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డుకు ఎంపికైంది, రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ గుజ్జా దీపకల చేతుల మీదుగా ఉత్తమ పంచాయితీ అవార్డు ను సర్పంచ్ మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9 అంశాలను సమర్థవంతంగా అమలుపరచి మెరుగైన సేవలతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడినందుకు గాను ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డుకు ఎంపిక చేశారు. కృషి, అభివృద్ధికి ఫలితంగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, ఎంపిటిసి జ్యోతి, ఉపసర్పంచ్ సతీష్, పంచాయితీ కార్యదర్శి రాంపల్లి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ పంచాయితీగా ఎంపిక కావడం పట్ల పలువురు వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్‌ను అభినందించారు.

## మండల మహాసభను విజయవంతం చేయాలి

*అనంతగిరి, మార్చి 26 (ప్రభాతవార్త)*

ఈ నెల 27న మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో నిర్వహించే బిఆర్ఎస్ మండల మహాసభను విజయవతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మండల మహాసభలో పార్టీ శ్రేణులకు సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్క గ్రామం నుండి 150 మందికి తగ్గకుండా కార్యకర్తలను సమీకరించి మండల మహాసభకు తరలిరావాలన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

*కనగల్, మార్చి 26 (ప్రభాతవార్త)*

మండలంలోని బోయినపల్లి గ్రామానికి చెందిన కారింగు సాయితేజ, సింగం నాగరాజు, భిక్షాల నగేష్‌లు బోయినపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో రవాణా చేస్తుండగా మండల పరిధిలోని ధర్వేశిపురం వద్ద పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ యు. నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించి కేసులు నమోదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## బాల్య స్నేహితునికి ఆర్థిక చేయూత

*చిట్యాల రూరల్, మార్చి 26 (ప్రభాతవార్త)*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి మల్లేష్‌గౌడ్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు బాల్య స్నేహితులు నగదు అందించి బాసటగా నిలిచారు. మండలంలోని ఉరుమడ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా స ంవత్సరంలో తనతో పాటు కలిసి చదువుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి పోగు చేసిన రూ. 27,500 నగదును ఆదివారం మల్లేష్‌కు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాము, శ్రీనివాస్, లింగస్వామి, సైదులు, సత్య నారాయణ, లింగస్వామి, అరుణ్‌కుమార్, శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*కోదాడ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త)*

కోదాడ పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఆర్‌టిసి బస్సు, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కోదాడ పట్టణానికి చెందిన నాగార్జునపు పాండురంగాచారి(60) ద్విచక్రవాహనంపై వెళ్తుండగా హైదరాబాద్ వైపుకు వెళ్తున్న ఏలూరు డిపోకు చెందిన ఎపి 37 జెడ్ 0252 బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద స్థలిలో పాండురంగాచారి మృతి చెందాడు. మృతదేహాన్ని తరలించేందుకు స్థానికులెవరూ ముందుకు రాకపోవడంతో పట్టణ సిఐ శివశంకర్ తన సిబ్బందితో స్వయంగా మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శివశంకర్ తెలిపారు.

# బొడ్రాయి ప్రతిష్టాపనలో ఉద్రిక్తత

### వెనుదిరిగి వెళ్లిన దేశ గురువు

*శాలిగౌరారం, మార్చి 26 (ప్రభాతవార్త)*

మండలంలోని రామానుజపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో నాలుగు నెలల క్రితమే గ్రామ ప్రజల సమక్షంలో బొడ్రాయి పండుగ ప్రతిష్టాపనకై రూ. 12 లక్షలను గ్రామ ప్రజల సమక్షంలో గ్రామసభ ఏర్పాటు చేసి కులాల వారీగా దాదాపు 13 మందితో ఒక కమిటీని ఎన్నుకుని వారిలో ఇద్దరు కమిటీ సభ్యుల పేరిట జాయింట్ అకౌంట్ తీసి బ్యాంకులో జమ చేశారు. దాదాపు నాలుగు నెలల నుండి ఎన్నో గ్రామసభలు జరిగినప్పటికీ ఇంతకు ముందు బొడ్రాయి ఎక్కడ ఉందో అక్కడే నూతన బొడ్రాయి పునఃప్రతిష్టాలంటూ కొంత మంది అన్నారు. మరికొందరు పాత బొడ్రాయి ఊరి చివర ఉన్నదని, అది కొన్ని సంవత్సరం క్రితం ఏర్పరిచిందంటూ అక్కడ నూతన బొడ్రాయి ప్రతిష్టించవద్దని, గ్రామ సెంటర్‌లోనే నూతన బొడ్రాయి ప్రతిష్టించాలని పలుమార్లు దేశ గురువులను, అర్చకులను తీసుకువచ్చి చూపించినప్పటికీ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఇదిలా కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు అదే విధంగా బొడ్రాయి పండుగ పేరిట ఎన్నుకున్న కమిటీ సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండా కొంత మంది దేశ గురువును గ్రామానికి పిలిపించి పాత బొడ్రాయి స్థానంలోనే ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన అక్కడికి చేరుకుని జరిగే కార్యక్రమాన్ని ఎలా చేస్తారంటూ అడ్డుకోవడంతో గొడవ పెద్దదై ఇరువర్గాలుగా మారి ఉద్రిక్తత నెలకొంది. గ్రామ ప్రజల్లో అలజడి లేవడంతో దేశ గురువు ధనుంజయరెడ్డి వెనుదిరిగి వెళ్లిపోయారు. గురువు వెళ్లిపోయాక సమస్య సద్దుమణిగింది. ఇకనైనా గ్రామసభ నిర్వహించి గ్రామస్తులంతా ఏకతాటిగా ఒక్కటై పండుగ నిర్వహించేందుకు చర్చలు చేశాకే అందరి ఇష్టాయిష్టాలతో బొడ్రాయి ప్రతిష్టించాలంటూ ఇష్టానురాజ్యంగా ఎవరికి వారు ప్రతిష్టాపన చూసేందుకు లేదని గ్రామ ప్రజలు, పెద్దలు తెలిపారు.

## ధర్మభిక్షం ఆశయాలు సాధించాలి

*మునుగోడు, మార్చి 26 (ప్రభాతవార్త)*



తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపి, గీతపనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్థంతిని ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో గల ఆయన విగ్రహానికి వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజా రామచంద్రం, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయమని, భవిష్యత్ తరాలకు వెలుగు చూపిందన్నారు. గీసే వాడికే చెట్టు, దున్నే వాడికే భూమి కావాలని పార్లమెంట్‌లో గళమెత్తిన మహనీయుడు అన్నారు. ఆయన ఆదర్శాలను తీసుకుని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద పార్టీగా మారి దేశ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వ కార్పోరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెడుతూ దారాదత్తం చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షుడు దుబ్బ వెంకన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి గురుమూర్తి, ముత్తయ్య, లింగస్వామి, సత్తయ్య, యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం పోరాట స్ఫూర్తి నేటితరం యువతకు ఆదర్శం

*నల్లగొండ టౌన్, మార్చి 26 (ప్రభాతవార్త)*

నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన పాలకులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన ప్రజల మనిషి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం పోరాట స్ఫూర్తి నేటితరం యువతకు ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం మాజీ ఎంపి ధర్మభిక్షం 12వ వర్థంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కసం సాగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ధర్మభిక్షం కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించి పార్లమెంట్‌లో గళమెత్తిన ప్రజానాయకుడు ధర్మభిక్షమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లాలు, కైలాస్, జిల్లా యాదయ్య, నేతి యాదగిరి, విశ్వనాథుల లెనిన్, ముండ్ల ముత్యాలు, ఎస్‌కె మదార్, యూసుఫ్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*శాలిగౌరారం, మార్చి 26 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన జానపాటి లింగమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న చైత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎంగిలి రామకృష్ణ ఆదివారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయంఅందించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ ఎంపిటిసి అక్కెనపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ సునీత రామచంద్ర, అకె 2నపల్లి శ్రీరాములు, అంబటి రమేష్, లక్ష్మయ్య, కాంచన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం ఆశయసాధనకు కృషి చేయాలి

*మర్రిగూడ, మార్చి 26 (ప్రభాతవార్త)*



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్థంతిని ఆదివారం మండల కేంద్రంలో సిపిఐ, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కరించడంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈదుల భిక్షం, బూడిద సురేష్, ఎరుకల నిరంజన్‌గౌడ్, కళ్లెం యాదిరెడ్డి, కేశవులు గౌడ్, సలువోజు రామలింగాచారి, కృష్ణయ్య, వెంకటయ్య, అంజయ్య, యాదయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మభిక్షం వర్ధంతి

చిట్యాల, మార్చి 26 ప్రభాతవార్త



స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, అఖిల భారత గీత పనివారల సంఘం వ్యవస్థాపకులు బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్ధంతిని ఆదివారం పట్టణ కేంద్రంలో దేశగాని బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కరించడంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరపాలని ఆయన కోరారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, సిపిఐ చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కె షరీఫ్, సీనియర్ కామ్రేడ్ మేకల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి సహాయం అందజేత

నకిరేకల్, మార్చి 26, ప్రభాతవార్త :



నకిరేకల్ కోటగురుజు దగ్గర నివాసం ఉంటున్న నడికుడి రవికుమార్ గత నెల 16న అధిక రక్తపోటు వల్ల బ్రెయిన్ డెడ్ అవ్వడంతో మరణించారు. జీవన్ దాన్‌కి గుండె, మూత్ర పిండాలు, కాలేయం, కళ్ళు మొదలగునవి అవయవదానం చేశారు. ఎందరికో స్ఫూర్తి అయ్యాడ. తనతో చదువుకున్న శివరంజని పాఠశాలకి చెందిన 2000 01 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన మిత్రులు కీ.శే. రవి కుమార్ పిల్లలు వరుణ్, చరణ్‌కి ఆదివారం రోజున రూ. 40వేలు ఆర్థిక సహాయం అందించారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని ఆ కుటుంబానికి బరోసా ఇచ్చారు. భార్య కవిత వారికి ధన్యవాదములు తెలిపింది. ఈ కార్యక్రమంలో బి. నరేష్, దయాకర్‌రెడ్డి, సి.హెచ్. రామలింగయ్య, పి. నరేష్, జి. ప్రవీణ్, సి.హెచ్. కరుణాకర్, బి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు అందుకున్న కవిత నరేందర్‌రెడ్డి

తిప్పర్తి, మార్చి 26, ప్రభాతవార్త :



సిలార్మియగూడెం నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయితీ సమగ్ర అభివృద్ధితో పాటు పల్లెల మధ్య స్నేహపూర్క పోటీ నెల కొల్పేందుకు కేంద్ర దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతాత్ వికాస్ పురస్కారాల్లో భాగంగా తిప్పర్తి మండలం శిలార్మి యగూడెం సర్పంచ్ కవితా నరేందర్ రెడ్డికి ఆదివారం రోజు విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధి జరిగిందని అన్నారు. గ్రామానికి ఉత్తమ అవార్డురాకతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# కెసి గుప్తా విగ్రహావిష్కరణ

కోదాడ రూరల్, మార్చి 26 ప్రభాతవార్త




వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులో కెసి గుప్తా విగ్రహాన్ని ఏర్పాటు చేయగా ఆదివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ వంగవీటి వెంకటగురుమూర్తి, ఎంఎస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ వైశ్య జాతి ఆణిముత్యం, స్వాతంత్ర్య సమరయోధులు అయిన కెసి గుప్తా లాంటి గొప్ప వ్యక్తుల విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వ జన్మ సుకృతమని, ఈ సందర్భంగా అవకాశం కల్పించిన వాసవి క్లబ్ వారిని అభినందించారు. జగ్గయ్యపేట మాజీ ఎమ్మె ల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కెసి గుప్తా చాలా మందికి తెలియదని, మరుగున పడిన ఇలాంటి మహానుభావుల గొప్ప త్యాగాన్ని స్మరించుకోవాలంటే ఇలాంటి విగ్రహాలను ఏర్పాటు చేసి ముందు తరాల వారికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. వంగవీటి గురుమూర్తి మాట్లాడుతూ కెసి గుప్తా విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మంచి సంప్రదాయాన్ని మొదలు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, నీలా సత్యనారాయణ, రాయపూడి వెంకట నారాయణ, వివిధ హోదాల్లో ఉన్న వాసవియన్ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులను వాసవి క్లబ్ తరపున ఘనంగా సన్మానించారు.

## ఉచిత వైద్య శిబిరాలు ఆరోగ్య రక్షణకు దోహదం

కోదాడ రూరల్, మార్చి 26 ప్రభాతవార్త



ఖరీదైన కార్పోరేట్ వైద్య సేవలు ఉచితంగా అందించడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు సుబ్బారావు అన్నారు. ఆదివారం పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోవిడ్ వంటి మహమ్మారులు వ్యాప్తి చెందుతున్న నేపధ్యంలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆవశ్యకమన్నారు. నగరాలకే పరిమితమైన పలు రకాల ఆరోగ్య పరీక్షలు విశ్రాంత ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అందించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఊపిరితిత్తులు, గుండె, ఎముకలు, నరాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 190 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి యమందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతా రామయ్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, లక్ష్మీనర్సయ్య, గడ్డం నర్సయ్య, మల్లేపల్లి వెంకటేశ్వరరావు, విద్యాసాగర్‌రావు, భిక్షం, రఘు, జగన్, నర్సయ్య, రుకోమ్ముద్దీన్, ఖలీల్ అహ్మద్, శోభారాణి, భ్రమరాంబ, తిరుపతమ్మ, డాక్టర్ శ్యామ్, రాఘవేంద్రరావు, పుల్లారావు, భూషణ్, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తా

కోదాడ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త



పురపాలక సంఘ పరిధిలోని గాంధీ పార్కులో గల గ్రంధాలయంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం ఆమె గ్రంధాలయాన్ని పరిశీలించి పోటీ పరీక్షల కోసం గ్రంధాలయంలో ప్రిపేర్ అవుతున్న విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంధాలయంలో లైట్లు, ఫ్యాన్లు, స్టడీ చైర్స్, తాగు నీరు సౌకర్యం సరిగా లేవని, అదే విధంగా ఒకే బాత్‌రూం ఉందని అందులో వాటర్ సౌకర్యం లేక చాలా ఇబ్బందికరంగా ఉందని విద్యార్థులు ఆమెకు వివరించారు. స్పందించిన ఆమె మాట్లాడుతూ గ్రంధాలయ మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వరరెడ్డి, దొంగరి బాబు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## రాహుల్‌కు మద్దతుగా దీక్షలో ....

నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త



ఎఐసిసి మాజి అధ్యక్షుడు ఎంపి రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం వేసిన అనర్హత వేటుకు నిరసగా దేశమంతటా రాహుల్ గాంధీకి మద్దతుగా పలువిధాలుగా నిరసన కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టారు. నిరసన కార్యక్రమాలలో భాగంగా హైద్రాబాదులోని గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న దీక్షా కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు, తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరిపురంకు ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు

అనంతగిరి, మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని త్రిపురవరం గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డుకు ఎంపికైంది, రాష్ట్ర మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపకల చేతుల మీదుగా ఉత్తమ పంచాయితీ అవారు ్డను సర్పంచ్ మందడి వీరమ్మ, కార్యదర్శి అహ్మదాబేగం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9 అంశాలను సమర్ధవంతంగా అమలుపరచి మెరుగైన సేవలతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడినందుకు గాను ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డుకు ఎంపిక చేశారు. సూర్యాపేట జిల్లాలోని 27 గ్రామపంచాయితీలను అవార్డులకు ఎంపిక చేసింది. దీనిలో భాగంగానే త్రిపురవరం గ్రామానికి హెల్త్ పంచాయితీలో మొదటి బహుమతిని ప్రధానం చేశారు. కృషి, అభివృద్ధికి ఫలితంగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

## మిత్రులను, అభిమానులను అలరించిన సంపూర్ణేష్

నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త



హైద్రాబాదు నుండి విజయవాడ వైపుగా వెళుతూ నార్కట్ పల్లి మండల కేంద్రంలో తన అభిమానులను స్నేహితులను కలిసి వారితో సరదాగా కాస్త సమయాన్ని గడిపారు టాలీవుడ్ నటులు హీరో సంపూర్ణేష్ బాబు. అభిమానులు ఆయనను శాలువాలతో సన్మానించి ఉగిది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ అభిమానం, మన అనుకునే భావన పల్లెటూర్లలో ఎక్కువగా ఉంటుందని, అందుకే పల్లెలో ఉంటే వారంటే తనకు ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాగిరి శంకర్ గౌడ్, బాలిమీకర్ విక్రమ్, అలుగుబెల్లి నర్సిరెడ్డి , రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా మారిన గట్టికల్లు రహదారి

ఆత్మకూర్‌ఎస్, మార్చి 26, ప్రభాతవార్త:



గట్టికల్లు నుండి నెమ్మికల్లుకు వెళ్లేటువంటి రహదారిలో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి పత్రికల దృష్టికి గ్రామస్థాయిలో తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాక ప్రమాదాలను ప్రత్యేక్ష పద్దతిలో పరోక్ష పద్దతిలో గమనించిన మార్త వెంకటేష్ వర్మ హృదయం చలించి ఎలాగైనా మా గ్రామ ప్రజలు ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో ఆదివారం దారి వెంట ఉన్న చెట్లు తీసే కార్యక్రమాన్ని తన సొంత ఖర్చులతో జేసీబిన ఏర్పాటు చేసి రహదారి పక్కన ఉన్నటువంటి తాటి చెట్లను కంప చెట్లను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా మూలమలుపుల వద్ద ప్రమాణికులు సులభంగా వెళ్లే విధంగా చేయడం జరిగింది. గత కొంతకాలంగా గట్టికల్లుకు వెళ్లేటువంటి ప్రయాణికులకు స్కూటర్ ప్రమాదాలు, ట్రాక్టర్ ప్రమాదాలు అత్యధికంగా ఈ ప్రాంతంలోనే జరుగుతుండడంతో గమనించి సమస్యలు జటిలమై ప్రాణాలు పోయే విధంగా కాకూడదని ముందు జాగ్రత్తగా కంపచెట్లను తొలగించి మానవత విలువలను చాటుకున్నాడు. గ్రామస్తులు వెంకటేష్ వర్మను అభినందించారు.

## జిల్లా స్థాయిలో గానుగుబండ గ్రామపంచాయితీకి జాతీయ పంచాయితీ అవార్డు

తుంగతుర్తి, మార్చి 26, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గానుగుబండ గ్రామపంచాయితీకి జిల్లా స్థాయిలో సామాజిక న్యాయంగా, సురక్షిత గ్రామం అనే కేటగిరిలో ప్రథమ స్థానంలో ఉత్తమ గ్రామపంచాయితీ పురస్కారానికి ఎంపికైంది. ఈ మేరకు మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ చేతుల మీదుగా ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మునుముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్పర్సన్ దీపిక యుగందర్‌రావు, ఎంపీపీ గుండగాని కవిత రాములు, ఎంపీడీఓ బీంసింగ్, పంచాయితీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గం ఎన్నిక

మోతె, మార్చి 26, ప్రభాతవార్త:



గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కార్యవర్గంను ఆదివారం నెమ్మికల్‌లోని పీయస్ ఫంక్షన్ హాల్లో ఎన్నుకోబడింది. మండల ఉపాధ్యక్షులుగా రావర్తి పుల్లయ్య చింతలపాటి రవి, యూత్ అధ్యక్షుడిగా కొండా సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అయితగాని జగన్‌లు నియమించ బడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన చిత్తలూరి నారాయణ గౌడ్, చోగాని శ్రీనివాస్‌గౌడ్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, సీతారాములు గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పొన్నమ్మ లేని లోటు కుటుంబానికి తీరనిలోటు

పెన్‌పహాడ్, మార్చి 26, ప్రభాతవార్త:



పొన్నమ్మ లేనిలోటు కుటుంబానికి తీరనిలోటని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్‌లో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనారావు సోదరుల మాతృమూర్తి తూముల పొన్నమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె దశదినకర్మకు వేరువేరుగా హాజరై పొన్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ వెంకట్‌నారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, మామిడి అంజయ్య, సర్పంచులు తూముల శ్వేత సురేష్‌రావు, పరెడ్డి సీతారాంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, ఊరుకొండ రాధాకృష్ణ, పొందిల నాగార్జున్, వగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, ఎదవల్లి మధుబాబు, మామిడి మైసయ్య, మామిడి చంద్రగౌడ్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మగాని ధర్మబిక్షం ఆశయసాధనకు యువత ఉద్యమించాలి

ఆత్మకూర్‌ఎస్, మార్చి 26, ప్రభాతవార్త:

గౌడ్‌ల హక్కుల సాధనకు ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని దర్మబిక్షం ఆశయసాధనకు ప్రతి ఒక్క యువకుడు ఉద్య మించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నెమ్మికల్లు గ్రామంలో నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మగాని దర్మబిక్షం 92వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ్‌లు తమ హక్కుల సాధన కోసం ఐకమత్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చొగోని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్, చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా కార్యదర్శి దంతూరి సోమన్న, కారింగుల శ్రీనివాస్, కప్పల రామ్మూర్తి సున్నపు జలందర్, మండల అధ్యక్షులు జలగం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని జేతిరాం గ్రామ యువకులకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ముల్కలపల్లి ఎంపీటీసీ ప్రతిభ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ.. యువకులు క్రీడ స్వభావం పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత దేవేందర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు చిన్న నాయక్, పింకు నాయక్, తండా యువకులు పాల్గొన్నారు.

## రంగంపేటలో పోలీసుల అవగాహన సదస్సు

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండలం రంగంపేటలో ఆదివారం పోలీసుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్నాయని ఎస్సై నవత పేర్కొన్నారు. బ్యాంకు, ఇతర సమాచారాన్ని గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో చవకగా లభించే వస్తువులను నమ్మి మోసపోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైరస్ సోకిన వరిపొలాలను పరిశీలించాలి

మాద్గులపల్లి, మార్చి 26 ప్రభాతవార్త



మాద్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో రైతులు సాగుచేసిన వరిపంటలు తీరచేతికి వచ్చేముందు అంతుచిక్కని వైరస్ కారణంగా పదిరోజులుగా వరి పొలాలకు తెల్లకంకి పొట్టకళ్లు మెడవిరుపు దోమకాటు మకేర సోకి ఎలాంటి మందులు కొట్టిన ప్రయోజనం లేకుండా పోతుందని పాములపాడు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతిసారి కూడా ఎకరానికి 35బస్తాలు దిగుబడి రావాల్సింది ఉండగా వైరస్ కారణంగా 40శాతం పొలాలు 10నుంచి 15బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చేలా ఉన్నాయన్నారు. తక్షణమే వ్యవసాయ అధికారులు స్పందించి పంటపొలాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపి రైతులకు పంట నష్టపరిహారం అందించేలా రైతులు కోరుతున్నారు. ఈకార్యక్రమంలో దామెర్ల వెంకన్న, అలుగునూరి ఈ దయతాడూరి పున్నయ్య, నిమ్మకంటి అంజయ్య, దొమ్మాటి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

ఆలేరు, మార్చి 26, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం దుర్మార్గమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందని అందులో బాగంగానే రాహుల్‌పై వేటు వేయడం జరిగిందన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. ఇలాంటి వైఖరి దుర్మార్గమని కోర్టు కూడా 30 రోజులు అపీల్ టైం ఇస్తుందన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను రాహుల్ ఎండగట్టినారని దానిని మోడీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వాదులంతా రాహుల్‌గాంధీకి అండగా నిలవాలని కోరారు.

## వైభవంగా నాగులమ్మ జాతర, శివపార్వతుల కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని నాగులపేట గ్రామంలోని నాగులమ్మ జాతర, శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా వచ్చి నవగ్రహపూజ, కలశ స్థాపన హోమం, శివపార్వతుల కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న శంకర్ శర్మ, పనీంద్ర శర్మలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు సరోజ దంపతులు,ఆర్డీవో నోద్‌కుమార్, జాతర పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వేల సంఖ్య పాల్గొని నాగులమ్మను దర్శించుకున్నారు.జాతరకు హాజరైనా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వసంతస్వామి,ఎంపీటీ తోట నారాయణ,రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, బీఆరెస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, ఆలయ చైర్మెన్ నవీన్‌రెడ్డి, అయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, భక్తులు పాల్గొన్నారు.

# వైఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సాంబశివుడి 12 వర్ధంతి

నల్లగొండ అర్బన్, మార్చి 26, ప్రభాతవార్త :
యాదవ రాజ్యాధికారి పోరాట సమితి (వైఆర్‌పిఎస్)రాష్ట్ర అధ్యక్షులు చల్లా కోటేష్ యాదవ్, వైఆర్‌పిఎస్ రాష్ట్ర సలహాదారులు బెల్లి నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పేదల పెన్నిధి, ఉద్యమ వీరుడు, మాజీ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి టిఆర్‌ఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు కోనపురి సాంబశివుడి 12వ వర్ధంతి నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నిర్వహించి సాంబశివుడికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా నల్లగొండ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మేకల యాదన్న యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు అల్లి సుభాష్ యాదవ్, మామిడి పద్మ, గుండెబోయిన జానయ్య, కన్నెబోయిన అంజిబాబు, గంగుల



చందు,వంశీ, కంబాలపల్లి ఉపేందర్ యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంబశివుడు ఆజ్ఞాతంలో ఉండి పేద ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేశారని జన జీవనం లోకి వచ్చిన తర్వాత ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కొరకు చేస్తున్న క్రమంలో అమరులు కావటం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్, మంత్రివర్యులు జగదీష్‌రెడ్డి, సాంబశివుడు మరియు రాములు కుటుంబాలకు అండగా ఉండాలని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏదైనా ప్రభుత్వ సంస్థకు సాంబశివుడు పేరు పెట్టాలని, కొనపురి స్వర్ణ లతకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోనపురి కవిత రాములుకు మార్కెట్ చైర్మన్ పదవిని రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్ల నరేష్, నల్లబెట్టి పురుషోత్తం, మిర్యాల సైదులు, సుంకరబోయిన శివ, వినయ్, వల్లాల వంశీ, జాల చక్రపాణి, గుండబోయిన మల్లేష్, రఘు, వర్రె నరసింహ, తెల్సు రి శంకర్, బత్తుల తిరుపతి, మేక శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఉచితంగా విద్యా, వైద్యం అందించాలి

గుండాల ప్రభాతవార్త:
తెలంగాణలో పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలని ఉచిత విద్య, వైద్యం సాధన సమితి జాతీయ అధ్యక్షుడు కిన్నెరసిద్ధార్ధ అన్నారు. తెలంగాణలోని పేదలందరికీ ఉచితంగా విద్యా, వైద్యం అందించాలని ఉచిత విద్య, వైద్యం సాధన సమితి ఆధ్వర్యంలో నవంబర్ 5న 2022న మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్‌లో ప్రారంభమైన 159 రోజులుగా కొనసాగుతూ 15,900 కిలోమీటర్లు పూర్తి చేసుకొని చైతన్య యాత్ర గుండాల మండల కేంద్రానికి చేరుకున్నది. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేటు బడుల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయించి, వారి ఫీజులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 55:45 నిష్పత్తిలో రియంబర్స్‌మెంట్‌గా చెల్లించాలి, ఈ చట్టం దేశంలో 9 రాష్ట్రాల్లో అమలు అవుతుండగా తెలంగాణలో అమలు కాకపోవడం వలన 9 లక్షల మంది పేద విద్యార్థులు ప్రైవేటు బడులలో ఉచితంగా నాణ్యమైన విద్యను పొందే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ చట్టాన్ని



తెలంగాణలో అమలు పరచి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ అమలు చేసి పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిపురం దశరధ, ఎస్ఎంసి చైర్మన్ మహమ్మద్ అబ్బాస్, మాజీ వార్డు సభ్యులు ఆవుల శ్రీనివాస్, సురిగల బిక్షపతి, పందుల మధు, బండి యాదగిరి, బిళ్ళ కంటి రాజు, బొంత రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో గంగాపురం గ్రామపంచాయతీకి జాతీయ పంచాయతీ అవార్డు

గుండాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగాపురం గ్రామపంచాయతీకి జిల్లా స్థాయిలో సామాజిక న్యాయంగా, సురక్షతగ్రామం అనే కేటగిరిలో ప్రథమ స్థానంలో ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారానికి ఎంపికైంది. ఈ మేరకు మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో సర్పంచ్ ధార సైదులు అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, మునుముందు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండలపంచాయతీ అధికారి పైళ్ల జనార్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం జన చైతన్య యాత్ర చేయాలని గోడపత్రిక ఆవిష్కరణ

గుండాల ప్రభాతవార్త:



బిజెపి మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా, సంక్షేమం, మత సామరస్యం, లౌకిక ప్రజాస్వామ్యం పరిరక్షణ, సామాజిక న్యాయం కోరతూ సిపిఎం అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో 2023 మార్చి 15 నుండి 29 వరకు జన చైతన్య యాత్రలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే మార్చి 28న ఆలేరు నుండి భువనగిరి వరకు జరిగే సిపిఎం జనచైతన్య యాత్రలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకిక వాదులు, మేధాశులు ఈ కార్యక్రమంలో భాగ్యస్వాములు కావాలని పార్టీ మండల కమిటీ సభ్యుడు పోతరబోయిన సత్యనారాయణ ప్రజలను కోరారు. ఆదివారం పెద్ద పడిశాల బస్టాండ్ చౌరస్తాలో సిపిఎం జనచైతన్య యాత్ర గోడ పత్రికను గ్రామ శాఖ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి శాఖపురం యాకన్న, మండల కమిటీ సభ్యులు మహమ్మాద్ ఖలీల్, మల్లెబోయిన బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్

అర్వపల్లి, మార్చి 26, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఆదివారం జాజిరెడ్డిగూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్వపల్లిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కుంబం ఉషారాణి నాగరాజు, వార్డు సభ్యులు యాగనందం, రామ్మూర్తి, గ్రామశాఖక అధ్యక్షులు పొన్న హరిప్రసాద్, కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, కోశాదికారి నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకుని ఎదగాలి

నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త



నేటి మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో కూడా ఉపాధి మంచి అవకాశాలు ఉన్నాయి. కష్టపడి పని చేసేవారు ఆయా రంగాలలో స్వయం ఉపాధి అవకాశాలను కల్పించుకుని ఆర్ధికంగా ఎదగాలని చెర్వుగట్టు గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అన్నారు. ఆదివారం గ్రామంలో మొటె భిక్షం నూతనంగా ఏర్పాటు చేసని కిరాన షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పెద్దకుర్మ చీర యాదయ్య, దెండె లింగయ్య, చెదురువెల్లి సత్తయ్య, ముడిపెల్లి శంకర్, చీర లింగస్వామి, మొటె శంకర్, వనం కృష్ణ, ఖమ్మంపాటి శంకర్, కంకల సతీష్, చెరుదువెల్లి రమేశ్, చీర మధు, మల్గ శివ, బద్దుల పరమేశ్, వల్లూరి సురేశ్, దయ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

నార్కట్‌పల్లి, మార్చి 26 ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చి దిద్దే కృషిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి గ్రామంలోని పలు వార్డులలో ఉదయం కాలనడకన పర్యటించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కాఆరానికి పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరుతున్న రోడ్డు విస్తరణ పనులకు స్థానిక దుకాణాల యజమానులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, యువజన శాఖ అధ్యక్షుడు నడింపల్లి మహేశ్, పుల్లెంల వెంకట్,మాజి డైరెక్టర్ పసునూరి శ్రీనివాస్, మాజి సర్పంచ్ సైదులు , స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ కార్డు ఉచిత నమోదు పట్ల హర్షం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు మండలం రాఘవపురం గ్రామంలో స్వామి వివేకానంద సొసైటీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ కార్డు ఉచిత నమోదు కార్యక్రమం చేస్తున్నందుకు గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నమోదు చేసుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ గజరాజు కాశీనాధ్ పాల్గొని మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఆయుష్మాన్ భారత్ కార్డు అమలు చేయడం పేద ప్రజలకు గొప్ప వరం, వైద్య ఖర్చుల కోసం రూ.5లక్షల కార్డు ఏర్పాటు చేయడం చాలా సంతోషం నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నందుకు ప్రేత్యక ధన్యవాదాలు ఆయుష్మాన్ భారత్ కార్డు నమోదు కార్యక్రమం ఉచితంగా మండలంలోని ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి స్వామి వివేకానంద సొసైటీ ఆధ్వర్యంలో చేస్తామని తెలియజేశారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలిః ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 26:**

క్రీడల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అదివారం హాలియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఇండియా ధన్ కా ధం ఒక్క రోజు మహిళా కబడ్డీ టోర్నమెంట్‌కు హాజరై గెలుపొందిన వారికి బహు మతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీ ణ క్రీడా అయిన కబడ్డీకి ప్రస్తుతం దేశ స్థాయిలో మంచి అదరణ లభిస్తుందన్నారు. యువత చేడు





అలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామాల అభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయి హాస్టల్ కోచ్‌లు శ్రీనివాస్, భాస్కర్‌రావు, నల్లగొండ సెక్రటరీ జి.కర్తయ్య, సూర్యపేట సెక్రటరీ ఎన్. నర్సింహారావు, నల్లగొండ జాయింట్ సెక్రటరీ డొనిమిక్, పీడీ వెంకట్‌రాంరెడ్డి, పీఈటీలు రాంబాబు, పరమేష్, సైదులు, నరేష్, సురేష్, నాగరాజు, లెనిన్, అన్వర్, రాము, కరుణాకర్‌రెడ్డి , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి ధర్మభిక్షం

**చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త**

నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి, పీడిత ప్రజల విముక్తే లక్ష్యంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర మ్మభిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ధర్మభిక్షం 12వ వర్ధంతి వేడుకలను ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తంగడపల్లి రోడ్డులో గల ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు ఎంపీగా పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఉడత రామలింగం, కొండూరు వెంకటేశం, బద్దుల సుధాకర్ యాదవ్, ఎస్ఎ.రహమాన్, టంగుటూరి



రాములు, దాసరి అంజయ్య, రొండి నర్సింహా, నీళ్ల భిక్షపతి, గుండెబోయిన భాస్కర్, బోయ మంకులు తదితరులున్నారు.

# నెమరుగొమ్ములలో 27 మేకలు, గొర్రె జీవాల చోరీ

**బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం నెమరుగొమ్ముల గ్రామానికి చెందిన తెల్జురి మల్లేశంకు చెందిన సుమారు రూ.1.70 లక్షల విలువచేసే 27 మేకలు, గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడినట్లు పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఆయన పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును సమీక్షించారు. బాదితుడు మల్లేశంను పరమార్శించి మనోధైర్యం కల్పించారు. ఈ మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని సంఘటన వివరాలు తెలుసుకుని కేసు ధర్యాప్తు జరుపుతున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జీవాల చోరీతో పెంపకం దారుడు తీవ్రంగా నష్టపోయాడని, ప్రభుత్వం పరిహారం



అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొలిచెలిమె ఐలయ్య, నాయకులు ఊదరి అచ్చయ్య, కొల ఐలయ్య, వంగూరి బాలరాజు, వంగూరి మహేష్, కోల మల్లేశం, రాజు తదితరులున్నారు.

# ఇండ్ల స్థలాల కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనికి వినతి



**నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీలోని ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలు ఇవా ్వలని నిరుపేదల స ంఘం ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగుతుండగా అదివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్ట ్న జన చైతన్యయాత్ర నేరేడుచర్లకు రాగా సిపిఎం పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం అంజదేశారు. సర్వేనెం.243, 244, 250, 253, 353, 4 79లోగల ప్రభుత్వ భూమి పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వాసా పల్లయ్య, వాసా కరుణాకర్, సయ్యద్ హసే ్సన్, తాళ్లూరి దుర ్గం, మాలాబి, రహమత్ ఉన్నీసాబేగం,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేపలమాదారంలో మై హోంవారి మెగా ఉచిత వైద్యశిబిరం

**మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవార్త**



మేళ్ళచెరువు మండలంలోని వేపలమాదారం గ్రామంలో ఆదివారం మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ వారి ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ల బృందం సుమారు 1000 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. పలు ఆరోగ్య సమస ్యలు ఉన్నవారికి సుమారు 3 లక్షల విలువైన మందులను ఉచిత ంగా అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, సర్పం చ్ సునిత బాలరాజు, ఎంపిటిసి అమరనాయిని కొండల్‌రావు, మైన్ ్స జిఎం శ్రీనివాసరావు, ఏజిఎం శ్రీనివాసరావు, సిద్ధం వెంకటరత్నం, డాక్టర్ శ్రీధర్‌నాయక్‌తోపాటు వైద్యబృందం, ప్రజాప్రతినిధులు, పరిశ్రమ అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొనా ్నరు.

# అత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయండిః ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 26:**

భారత రాష్ట్ర సమతి పిలుపు మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే అత్మీయ సమ్మేళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే నోముల భగత్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అత్మీయ సమ్మేళన కార్యక్రమాలను ఈనెల 27వ తేదీన అనుముల మండలం రామడుగులో, 28వ తేదీన నిడమనూరు మండల కేంద్రంలో, 29వ తేదీన హాలియా మున్సిపాలిటీ, అనుములలో, 31వ తేదీన నిడమనూరు మండలం శాఖాపురంలో, నఏప్రిల్ 1వ తేదీన గుర్రంపోడు మండలం కోప్పోలు, 2వ తేదీన పెద్దవూర మండలంలో, 4వ తేదీన గుర్రంపోడు మండలం కేంద్రంలో 5వ తేదీన పెద్దవూర మండలం పర్వేదులలో, 7వ తేదీన మాడుగులపల్లి మండలం కన్నెకల్‌లలో, 9వ తేదీన నాగార్జునసాగర్ (నందికొండ) మున్సిపాలిటీలో అత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మేళన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త**




దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డిహెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి అన్నారు. దళజత హక్కుల పోరాట సమితి ఉస్మానియా క్యాంపస్‌లో ఈ నెల 31న నిర్వహించే డిహెచ్‌పిఎస్ మొదటి మహాసభల వాల్ పోస్టర్లను ఆయన ఆదివారం ఆవిష్కరించారు. అధిక సంఖ్యలో దళితులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు దాసరి అంజయ్య, దాసరి యాదయ్య, కిష్టయ్య, ఉబ్బు దర్శన్, రాములు, బుచ్చయ్య తదితరులున్నారు.

# కార్మికులంతా భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలి

**- పరిశ్రమల జిల్లా అధికారి శ్రీదేవి**

**మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవార్త**




మండలంలోని రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియాసిమెంట్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమాల సభలో పరిశ్రమల జిల్లా అధికారి శ్రీదేవి మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగులందరు భద్రతా సూత్రాలను శ్రద్ధగా పాటించాలని కోరారు, ప్రియా సిమెంట్‌లో కార్మికులంతా భద్రతా సూత్రాలను పాటిస్తూ జోరో ప్రమాదాలతో ఉద్యోగ భాద్యతలను శ్రద్ధగా నిర్వహిస్తున్నారని అభినందించారు. సాంస్కృతి కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. ఉత్తమ కార్మికులకు, విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ కార్యక్రమాలలో జ నరల్ మేనేజర్ గుర్రప్ప, వెంకటేశ్వర్లు, చక్రధర్, శ్రీనివాసరావు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉ ద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత బొమ్మగాని ధర ్మభిక్షం 12వ వర్ధంతి వేడుకలను ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉమ్మడి నల్లగొండం జిల్లాలో గౌడ పనివారులు, గౌడ వృత్తిదారులకు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, బత్తుల లక్ష్మయ్యగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, ఊడుగు మల్లేశంగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సందగళ్ల సతీష్, సుర్వి నర్సింహాగౌడ్, తోర్పునూరి



మల్లేశం, ఊడుగు రమేష్‌గౌడ్, బత్తుల స్వామి, మునుకుంట్ల జంగయ్యగౌడ్, మహేష్‌గౌడ్, నాగరాజుగౌడ్, సుర్వి కిరణ్

## సమాజ మార్పు కోసం పాటుపడాలి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, మార్చి 26 ప్రభాతవార్త

సమాజ మార్పు కోసం పాఠశాలల యాజమాన్యాలు పాటుపడాలని, ఇందుకోసం విద్యార్థి దశ లోనే చిన్నారుల్లో సమాజ సేవ భావాలను పెంపొందింపజేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి ్డ రాజు, తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కటోపూజ్వల ఆనందాచారిలు అన్నారు. స్థానిక చందన పాఠశాలలో శనివారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గది అనేది సమాజ మార్పుకు నాందిగా ఉండాలన్నారు. అది చందన స్కూల్ కావాలని వారు పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తుకు పాఠశాల యాజమాన్యందే బాధ్యత అన్నారు. ఆనందాచార్యులు మాట్లాడుతూ పిల్లలను ప్రకృతికి అనుసందానం చేస్తూ విద్యాబోధన చేయాలన్నారు. పిల్లలు శాస్త్రీయ అవగాహన, అల్లరి చేయడం, ఆటలు ఆడటం, మారం చేయడం, పిల్లల స్వభావం అన్నారు.




పిల్లలు మట్టిలో ఆడుకోవడం తప్పు కాదన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవ్వారు రామేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎస్‌ఐ సాయిలు, కాలనీ వాసులు బత్తుల శంకరయ్య, బడుగు శ్రీరాములు, ఎం.సుభాష్, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, అర్చన, రేణుక, జగదీశ్వరీ, సౌమ్య, ఉషారాణి, కరాటే మాస్టర్ చంద్రమౌళి, కొరియోగ్రాఫర్ డి.శ్రీను, కొత్త అశ్విని తదితరులున్నారు.

## రామలింగేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 26 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 30న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం, 31న ఉదయం రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు, సభ్యులు మందుగుల బాలక్రిష్ణ, ఏపూరి సతీస్, పాలకూర గిరిగౌడ్, పాలకూర



యాదయ్యగౌడ్, వీరమల్ల ఓంకార్ గుప్తా, ఇరుకుళ్ల సురక్షితంగుప్తా, బాకారం నాగరాజు, పాశం కృష్ణ యాదవ్ తదితరులున్నారు.

# ఘనంగా ధర్మభిక్షం వర్ధంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 26 ప్రభాతవార్త

నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్ 12వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆదివారం జనగాం గ్రామంలో ఆయన విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారుల సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ శంకరయ్య, ఉపాధ్యక్షులు నాతి కృష్ణయ్య, కొండూరు వెంటకేశం, బొంగు చంద్రయ్య, కొండూరు లక్ష్మయ్య, కొండూరు కృష్ణయ్య, తొలిపురం యాదయ్య, నాతి వెంకటయ్య, కందుల లింగయ్య, కొండూరు యాదయ్య, బొంగు



బుచ్చయ్య, తండా శ్రీను, బెల్లంకొండ నర్సింహా, తండా యాదయ్య, కప్పల నర్సింహా, గీత పనివారులు తదితరులున్నారు.

# యువతను ప్రోత్సహించేందుకే క్రీడలు

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త

యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ నాయకులు వాకిటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకుని కొండమడుగు గ్రామంలో చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ క్రీడల ప్రాంగణంలో ఆదివారం నిర్వహిస్తున్న బాలీబాల్ టోర్నమెంట్స్‌ను ఆయన ప్రారంభించారు. విజేతలైన భువనగిరి భాను ప్రథమ బహుమతిగా, ద్వితీయ బహుమతి విజేతగా బత్తుల సాయికుమార్ టీంలు గెలుపొందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో దాగియున్న ప్రతిభను వెలికి తీయడం కోసం క్రీడా పోటీలు దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మొలగరం పాండు, బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పంజాల రమేష్‌గౌడ్, ఆరుమూళ్ల జహాంగీర్, కో-ఆప్షన్ సభ్యులు పెంటబోయిన ఎట్టయ్య, ఆరుమూళ్ల బాలరాజు,



గాండ్ల కృష్ణ, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్‌గౌడ్, నాయకులు గాండ్ల బాలరాజు, ఏర్పుల ముత్యాలు, కడెం నరేష్, మంద భాస్కర్, గుండ్ల మహేష్, సిద్దుల సందీప్, చిలకగూడెం గణేష్, బాబు, భాను, మణి, విష్ణు, సాయి, యువకులు తదితరులున్నారు.

## నేడు బీఆర్ఎస్ అత్మీయ సమ్మేళనం

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటి.రామారావు పిలుపు మేరకు బీబీనగర్ మండల బిఆర్ఎస్ అత్మీయ సమ్మేళనం సోమవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. సమ్మేళనానికి మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డిలు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంత చేయాలని కోరారు.

## జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ సర్పంచు అవార్డు అందుకున్న మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్

బీబీనగర్, మార్చి 26 ప్రభాతవార్త



జాతీయ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా ఉమ్మడి నల్లగొడం జిల్లా కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రంలో జిల్లా స్థాయి ఉత్తమ సర్పంచు, ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా ఆదివారం అందుకున్నారు. బీబీనగర్‌కు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రావడం పట్ల ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు నాయకులు అభినందనలు తెలిపారు.

## నేరేడుచర్ల మండల బహుజన్‌సమాజ్ పార్టీ అధ్యక్షునిగా తక్కెళ్ల నాగార్జున

నేరేడుచర్లరూరల్ మార్చి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల బహుజన్‌సమాజ్ పార్టీ అధ్యక్షునిగా తక్కెళ్ల నాగార్జునను నియమిస్తూ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల మండలంలోని వైకుంఠాపురం గ్రామానికి చెందిన ఆయన విదా ్యర్థిదశలో చురుకుగా విద్యార్థి సంఘం కార్యకలాపాలలలో పాలొ ్గన్నట్లు తెలిపారు. మండలంలో బిఎస్‌పి పార్టీని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.


## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం

నేరేడుచర్లరూరల్ మార్చి 26 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుపార్లమెంట్ అధికార ప్రతినిధి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎడవెల్లి వెంకటకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనులు గ్రామాలలో కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరబండి తిరుమలయ్య, సిద్ధపంగ శ్రీరాములు, సిద్దపంగ వెంకటమ్మ, అమరారపు పుష్ప, ఇంజమూరి వెంకటమ్మ తదితరులు పాలొ ్గన్నారు.

## ధర్మభిక్షం వర్ధంతి

దేవరకొండ,26మార్చి,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధులు , స్వాతంత్ర్య సమరయోధులు , మాజి పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్ధంతిని ఆదివారం పట్టణంలోని చంద్రన్న భవన్‌లో గీత పనివారల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్,చింతపల్లి పుల్లయ్య, వేముల రాజు, అవిరినేని గోపాల్‌రావు, బోడ్డుపల్లి కృష్ణ, కుంభం జయరాములు, బోయపల్లి రాములుగౌడ్, హన్మంత్ శ్రీనివాస్‌గౌడ్, వెంకటయ్య, ఆరెకంటి శ్రీను, వెంకటయ్య, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

# ధర్మభిక్షం 12వ వర్ధంతి

*చండూరు,26మార్చి,ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు , స్వాతంత్ర్య సమరయోధులు , మాజి పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 12వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య మాట్లాడుతూ త్యాగ పురుషుడు ,ప్రజల మనిషి ధర్మభిక్షం అని అన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసిన సందర్భంగా 480మంది అభ్యర్థులపై భారీ మెజార్టీతో గెలిచి,దున్నేవాడిదే భూమి అంటూ పార్లమెంటులో ఎలుగెత్తి చాటారని అన్నారు.వారి త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో





ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, బొడ్డు వెంకటేశ్వర్లు, గీత పనివారల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గంట రమేష్, , గంట నగేష్, బండమీది వెంకన్న, నక్కపోతు ముత్తయ్య, కర్నాటి వెంకటేశం, ఏఐటియుసి మండల అధ్యక్షులు దోటి వెంకన్న, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

**గౌడ సంఘం ఆధ్వర్యంలో:**

స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయుధ పోరాట యోధుడు , పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం 12వవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ధర్మభిక్షం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు,చండూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మొగుదాల చిన్న దశరథ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ...నియోజకవర్గంలో జోరుగా వలసలు

*దేవరకొండ,26మార్చి,ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ పట్టణానికి చెందిన 50మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని , 100రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వం తీసుకుని క్రియాశీలక సభ్యత్వం పొందితే మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు భీమా సౌకర్యం వర్తిస్తుందని ఆయన తెలిపారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే బిఆర్ఎస్ అగ్రస్థానంలో ఉందని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని,విద్య,వైద్యం,సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు



అందుతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, మహ్మద్ రైస్,ముడవత్ జయప్రకాష్ నారాయణ, ఇలియస్, చిత్రం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# అమరవరం గ్రామపంచాయితీకి జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయితీ అవార్డు

*హుజూర్‌నగర్ మార్చి 26 ప్రభాతవార్త*



దీన్‌దయాల్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కారాలలో భాగంగా సామాజిక భద్రత అంశంలో జిల్లా స్థాయి జాతీయ ఉత్_మ పంచాయితీగా ఎన్నికైన సందర్భంగా అమరవరం గ్రామ సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, ఉపసర ్పంచ్ దూబ బాలసైదులు, గ్రామ కార్యదర్శి షేక్ సైదు లు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ల చేతుల మీదుగా నల్లగొండలో ఆదివారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయడం జరిగిందన్నారు. సామాజిక భద్రత అంశంలో గ్రామ ప్రజలు మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాన్నిఅన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు అందరి సహకారంతో ముందుకు పోతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండివో శాంతకుమారి, ఎంపీవో మౌలానా తదితరులున్నారు.

# మేళ్ళచెరువు సర్పంచ్ శంకరరెడ్డికు ఉత్తమ అవార్డు

*మేళ్ళచెరువు మార్చి 26 ప్రభాతవార్త*



స్థానిక గ్రామపంచాయితీ సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కార్యదర్శి ఇర్ల నారాయణరెడ్డిలకు ఆదివారం జిల్లాస్థాయిఉత్తమ అవార్డులను జిల్లాకేంద్రం సూర్యపేటలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మేళ్లచెరువు గ్రామపంచాయితీకి, సర్పంచ్‌కు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు దక్కిన సందర్భంగా ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు, అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*దామరచర్ల మార్చి 26 ప్రభాతవార్త*



ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని రా ష్ట్ర విద్యుత్ శాఖ మ ంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణ సతత్ వికాస్ పురస్కారాలలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన వాడపల్లి గ్రామ సర్పంచ్ కొండూటి మాధవి సిద్ధయ్య, పంచాయితీ కార్యదర్శి శేఖర్‌బాబులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనే ధ్యేయంగా ముందుకు దూసుకుపోతున్న భారాస ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకొని పల్లెలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు భాస్కర్‌రావు, ఎంపిపి ధరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత, ఎంపిడివో జి.కె.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



*గరిడేపల్లి మార్చి 26 ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయి ఉన్నారని ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గరిడేపల్లి మండల ంలోని గానుగబండ గ్రామంలో జరిగిన సిపిఐ గ్రామ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి అనేక వ్యయ ప్రయాసలకోర్చి పెట్టుబడులు పెట్టి పంటలు చేతికొచ్చే దశలో ఆకాల వర్షాలకు నష్టపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం నిబంధనల పేరుతో నష ్ట పరిహారం చెల్లించలేమని చెప్పడం రైతాంగాన్ని మోసం చేయడమేనని ఆయన అన్నారు. ఒకవైపు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వ పెద్దలు ప్రకటిస్తూ మళ్లీ నిబంధనల సాకుగా చూపించడం సరికాదని ఆయన అన్నారు. ప్రభుత ్వం ఇప్పటికైనా నిబంధనలు పక్కకు పెట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈకార ్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, రైతుసంఘం నాయకులు జొన్నలగడ్డ తిరపయ్య, పోకల ఆంజనేయులు, మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ నబీసాహెబ్, బొమ్మకంటి సోమయ్య, షేక్ పీర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యయాత్రకు జన నీరాజనం

*గరిడేపల్లి మార్చి 26 ప్రభాతవార్త*



రాష్ట్రంలో కొనసాగుతున్న జన చైతన్యయాత్ర 10వ రోజు ఆదివారం మండల పరిధిలోని రాయినిగూడెం వద్దకు ేరుకోగా మండల పార్టీ శ్రేణులు, మండలపార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్ ఆధ్వర్యంలో కోలాటాలు, డప్పుచప్పుళ్ల నడుమ పూలమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు నాయకులకు అడుగడుగునా నీరాజనం పలికారు. యాత్ర మండలంలో సుమారు 500 మంది ప్రతినిధులతో కీతవారిగూడెం, అప్పన్నపేట గ్రామాలనుండి మండలకేంద్రానికి చేరుకోగా అక్కడ నుండి పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కర్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి బైక్‌ర్యాలీ నిర్వహించారు. బైక్ రా ్యలీ మండలంలోని ఎల్‌బినగర్ వరకు ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కొలిపాక వంశీకృష్ణ, మండల నాయకులు తుమ్మల సైదయ్య, షేక్ వలీ, దోసపాటి భిక్ష ం,యానాల సోమయ్య, యానాల రాజేష్, అంబటి భిక్షం, మచ్చ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, బొల్లేపల్లి శ్రీనివాస్, దోసపాటి సుధాకర్, నందిపాటి నాగయ్య, వట్టికూటి అంజయ ్య, యాదగిరి, ఎస్‌కె.జానీ, వెంకన్న, సైదులు, అరవింద్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి సిపిఎం పోటీ

## -జన చైతన్య యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

మిర్యాలగూడ క్రైం, మార్చి 26 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాదం కార్పొరేట్ల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ సక్షేమం , ప్రజాస్వామ్యం, సమానత్వ కోసం చేపట్టిన జనచైతన్యయాత్ర అదివారం సాయంత్రం మిర్యాలగూడకు చేరుకుంది. మిర్యాలగూడ మండలం అలగడప టోల్గేట్ వద్ద జన చైతన్యయాత్రకు శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. వందలాది వాహనాలతో అలగడప, అవంతీపురం, రాంనగర్ బంధం ఈదులగూడెం, హౌసింగ్‌బోర్డు రాజీవ్‌చౌక్ మీదుగా ఎన్‌టిఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వరకు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కులం మతం పేరుతో ప్రజలో విద్వేషాలు సృష్టించి సెంటిమెంట్లో అధికారం కోసం బిజెపి పాకులాడుతుందన్నారు. అలాంటి పార్టీలకు తెలంగాణ గడ్డపై స్థానం ఉండదని చెప్పారు. మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండకట్టేందుకు సిపిఎం పార్టీ కృషి చేస్తుందన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ పార్టీకి తాము మద్దతు ఇస్తున్నామన్నారు. బిజెపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే పార్టీలతో కలుపుకొని భవిష్యత్‌లో బలమైన ఉద్యమాలు చేస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించడంలో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా వ్యవహరించారన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న మోడికి వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మోడిని గద్దెదించడమే లక్ష్యంగా





కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తాయన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన సభలో అకిలభారత కిసాన్ జాతీయ ప్రధానకార్యదర్శి విజ్ఞుకృష్ణన్, జనయాత్ర బృందం పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి , జిలా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు అందుకున్న మఠంపల్లి సర్పంచ్

మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త



గ్రామపంచాయితీ పరిపాలన, ఉత్తమ సౌకర్యాలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి తదితర అంశాలపై మఠంపల్లి గ్రామపంచాయితీకి జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపిక కావడంతో ఆదివారం గ్రామపంచాయితీ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరిగిందని, రానున్నరోజుల్లో గ్రామపంచాయితీని మోడల్ గ్రామపంచాయితీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# బిఆర్ఎస్ మాటలు నమ్మకండి: బంటు

మిర్యాలగూడ రూరల్, మార్చి 26 ప్రభాతవార్త



మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మవద్దని టిడిపి జాతీయ పార్టీ క్రమశిక్షణ సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. అదివారం పట్టణంలోని చైతన్యనగర్‌లో గర్దాస్ ప్రభాకర్ పర్యవేక్షణలో ఇంటింటి టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, మైనార్టీ నాయకులు నసీరోద్దీన్‌బాబా, ఉప్పలపాటి గోపాలకృష్ణ, నూకపంగ కాశయ్య, గంధం శ్రీనివాస్, శంకర్‌రావు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులతో బాధ్యత పెరిగింది

మిర్యాలగూడ క్రైం, మార్చి 16 ప్రభాతవార్త

గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ది చేయడంలో అధికారులు, పాలకమండలి అందించిన సహకారంతో జిల్లాలో 6 విభాగాలో ఉత్తమ అవార్డు పొందడం సంతోషదాయకమని, అవార్డులతో తమ బాధ్యత మరింత పెరిగిందనిమిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణ



చౌదరి అన్నారు. దీన్‌దయాల్ పంచాయితీ సతత్ పురస్కార్ 2021-22లో జాతీయ పంచాయితీ అవార్డుల కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన 9అంశాలలో 6 అంశాలలో ప్రథమస్థానంలో గ్రామపంచాయితీ నిలిచిందని, అదే విధంగా అదివారం జిల్లాస్థాయిలో నిర్వహించిన అవార్డులో తమ గ్రామపంచాయితీకి అవార్డు రావడం అభినందనీయని అయన అన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి , మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూగుప్తా, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. శ్రీనివాస్‌నగర్ పంచాయతీకి జిల్లాస్థాయి ఉత్తమ పంచాయితీ అవార్డు రావడం పట్ల రాష్ట్ర అగ్రోస్ అభివృది సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి , జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు, సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి,

# 15మంది ముస్లీం కుటుంబాలకు రంజాన్ కిట్ల అందజేత

మిర్యాలగూడ క్రైం, మార్చి 26 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త శ్రీదీపిక ఫర్నిచర్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ బెటెల్ట్ యాజమాని సాధినేని పుల్లారావు సామాజిక సేవకుడని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ అర్గనైజర్ హ్యూమన్ రైట్స్ డిఫెంబర్ హమీద్ షేక్ అన్నారు. అదివారం పుల్లారావు 15మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ కీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచార్య చిరంజీవి, ముకేష్‌చౌదరి, జానీపాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనం పోటీలో శతమన్యుకు బంగారు పతకం

మిర్యాలగూడ క్రైం, మార్చి 26 ప్రభాతవార్త

చదువుతో పాటు విద్యార్థులకు వివిధ రంగాల్లో వారి అబిరుచులకు అనుగుణంగా ఉన్న రంగాలను ప్రోత్సాహించడంలో వారిలో ప్రతిభను వెలికితీయాలని ఢిల్లీ వరల్డ్‌స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ అన్నారు. 10వ అకిలభారత చిన్నారుల,యువజన విభాగం అధ్వర్యంలో ఇటీవల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పట్టణానికి చెందిన ప్రముఖ శ్రీవైద్య నిపుణులు డాక్టర్ రమాదేవి-వెంకటయాదవ్ దంపతుల కుమారుడు రెండవ తరగతి విద్యనభ్యసిస్తున్న బట్టు శతమన్యు అత్యుత్తమ ప్రతిభకనబర్చి బంగారు పతకం సాధించినట్లు తెలిపారు.బంగారు పతకాన్ని అదివారం అందజేశారు. చిత్రలేఖనం మాస్టర్ విజయ్ అధ్వర్యంలో శిక్షణ పొందిన శతమన్యు బంగారు పతకం సాధించడం పట్ల పాఠశాల ప్రినిపల్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అభినందించారు.



# రంగ స్థల కళాకారుడు కొత్త భద్రయ్యాచారికి ఘన సన్మానం

మఠంపల్లి మార్చి 26 ప్రభాతవార్త



మండలంలోని అల్లీపురం గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు, నంది అవార్డు గ్రహీత, వాగ్గేయకారుడు కొత్త భద్రయ్యాచారికి ఆదివారం ప్రపంచ రంగస్థల దినోత్సవాలలో భాగంగా శ్రీయువభారతి సాహిత్య సాంస్కృతి కళాసమితి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఘన సన్మానం చేశారు. కళాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కళాకారుడు గుంటి పిచ్చయ్య కొత్త భద్రయ్యాచారిని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి కళలకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో బోగాల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో ముత్యాలమ్మ బోనాల పండుగ

అడవిదేవులపల్లి మార్చి 26 ప్రభాతవార్త



మండలపరిధిలోని చిట్యాల గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ఎత్తి గ్రామస్థుల నృత్యాలతో ఆనందోత్సాహాల మధ్య డప్పు వాయిద్యాలతో ముత్యాలమ్మ వారికి భక్తి శ్రద్దలతో నైవేద్యంగా బోనాలు సమర్పించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దర్శించుకున్న వారిలో జడ్‌పిటిసి కుర్ర సేవ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొత్త మర్రెడ్డి, బాలెంపల్లి సర్పంచ్ భీమ్లానాయక్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ముదిమాణిక్యం ఉపసర్పంచ్ పిల్లి వెంకటరావమ్మ, వెంకటేశ్వర్లు, గ్రామసర్పంచ్ బొమ్మరబోయిన నాగేంద్ర శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ సర్పంచ్ ఏలు రామారావు, నక్క వెంకటేశ్వర్లు, కాశయ్య, ఆంజనేయులు, జాన్‌పాడ్ మస్తాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధర్మభిక్షం ఆశయాలను సాధించాలి

## ధర్మభిక్షం ఆశయాలను సాధించాలి

దేవరకొండ,26మార్చి,ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు,గీత పనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,నల్లగొండ ఎంపి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ధర్మభిక్షం 12వ వర్ధంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో పల్లా పర్వతరెడ్డి భవన్‌లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి అనేక పోరాటాలు నడిపించారని,నిత్యం పేద ప్రజలకోసం,గీత కార్మికుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అన్నారు. దున్నేవాడికే భూమి, గీసేవాడికే చెట్టు అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఎన్నో సమరశీల ఉధ్యమాలు నడిపిన గొప్ప నాయకుడని




కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి,గీత పనివారల సంఘం జిల్లా నాయకులు బెజవాడ లక్ష్మయ్య, ఎండి వహాబ్ లాలయ్య, పల్లె కృష్ణయ్య, అలమోని మల్లయ్య, పగిళ్ల బుచ్చయ్య, లింగంపల్లి వెంకటయ్య, ఎండి జాకీర్, శ్రీరామదాసు,

# కార్యకర్తలలో భరోసా నింపడానికే పార్టీ కార్యాలయం ప్రారంభించాం

గుర్రంపోడ్, మార్చి 26, ప్రభాతవార్త : గుర్రంపోడ్ మండలంలో బిఆర్ఎస్ పార్టీలో ఏర్పడుతున్న అంతర్గత విభేదాల వల్ల కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయకుండా వారికి భరోసా కలిగించడానికి కోసమే కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని బిఆర్ఎస్ మండల నాయకులు వెంకటాపురం అచ్చాలు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బైరెడ్డి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని పాల్వాయి గ్రామపంచాయితీలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అభిమాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలంతా సమిష్టి కృషితో పనిచేసి నేడు ఎంపిపి పదవిలో ఉన్న వ్యక్తి తమ సొంత రాజకీయ లబ్దికోసం పార్టీలో పని చేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వకుండా తన స్వలాభం కోసం ఇతర వ్యక్తులను హక్కుల చేర్చుకొని పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడంలేదని వారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం మండలంలోని పార్టీని దెబ్బతినే విధంగానే కాకుండా తమ సొంత గ్రామంలో కూడా పార్టీని బలహీపరిచే విధంగా వ్యవహరిస్తున్నాడని అతని ప్రవర్తన నచ్చక ఇతరపార్టీలోకి వలస వెళ్ళేటప్పుడు కార్యకర్తలు అంతా సిద్దంగా కావడంతో వారిని పార్టీలో కొనసాగించేందుకు ఇతర పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి జెడ్పిటిసి గాలి సరితరవికుమార్ జిల్లా రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు కంచర్ల విజేందర్‌రెడ్డి అండదండలతో ఎంసి కోటిరెడ్డి సమక్షంలో పార్టీ వదలకుండా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగే విధంగా కార్యకర్తలను



ఒప్పించి వారి ఆధ్వర్యంలో కార్యకర్తల కోరిక మేరకు తమ అభిమాన నాయకుడు ఎంసి కోటిరెడ్డి కార్యాలయాన్ని ప్రారంభించుకున్నామని వారిని ఆహ్వానించుకొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించుకొని పార్టీ కార్యకర్తలను అక్కున చేర్చుకొని బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామంలో గడపగడపకు తీసుకెళ్ళి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామే తప్ప పార్టీకి ఎలాంటి నష్టం కలిగియకుండా పనిచేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నల్ల మంగమ్మ శ్రీరాములు, మత్య సొసైటీ చైర్మన్ మేకల వెంకన్న ముదిరాజ్, బొడ్డుపల్లి రాంబాబు, వెంకటాపురం, విష్ణు, కొండల్, జానయ్య, మారపాక గిరి, గోగు రమేష్, శేఖర్, నడ్డి రమేష్, శివ, లింగయ్య, బొడ్డుపల్లి శ్రీనివాసులు, కొట్టగిరి, వెంకటేశ్, కట్టబోయే యాదయ్య, గిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన,పురుగు మందుల దుకాణ లైసెన్సు ఇక సులభం

## కాగిత రహిత సేవలకు శ్రీకారం

ప్రభాతవార్త-నల్లగొండ

వ్యవసాయంలో అధిక ఉత్పత్తి సాధించాలంటే సరైన విత్తనాలు, పురుగు మందుల వినియోగమనేది కీలకం. అయితే ఇందులో అన్నదాతలు నాసిరకం విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేసి దిగుబడి రాక గతంలో ఆత్మహత్యలకు పాల్పడిన రోజులున్నాయి. వీటిని నివారించడానికి ప్రభుత్వ ం తగు చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా నాణ్యమైన వాటినే అన్నదాతలకు అమ్మేలా సదరు దుకాణదారులకు లైసెన్సులను జారీచేసి అమ్మకాలు జరిపేలా నిరంతరం నిఘా ఉంచుతుంది. ఇప్పటివరకు బాగానే ఉన్న ఇలాంటి లైసెన్సులు తీసుకోవడం, పునరుద్ధరణలో సదరు దుకాణదారులు చాలా అవస్థలు పడేవారు. గతంలో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల అమ్మకాలు జరిపే వ్యాపారులు తప్పనిసరిగా ఆయా లైసెన్సుల కోసం మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో దరఖాస్తులు చేసుకుని సంబంధిత కాపీలతో వ్యవసాయాధికారుల వద్దకు వెళ్లేవారు. ఈపద్ధతి రోజులతో కూడకోవడంతో పాటు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడేది. అయితే దీన్ని సులభతరం చేసేందుకు కొన్ని మార్పులు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ దుకాణదారుడి సెల్‌ఫోన్ సంఖ్యతో నేరుగా ఆశాఖకు చెందిన ఫర్టిలైజర్ లైసెన్సు మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే ఇంటర్నెట్ పేజీలో లాగిన్ కావాలి. అక్కడే నూతనంగా, పునరుద్ధరణకు సంబంధించిన దరఖాస్తులను పూర్తిచేసి చలాను, ఇతర పత్రాలను అప్‌లోడ్ చేయగా పరిశీలన కోసం సంబంధిత వ్యవసాయశాఖ అధికారులకు వెళుతుంది. దరఖాస్తు పరిస్థితిని కూడా దుకాణదారుడు ఎప్పటికప్పుడు ఇంటర్నెట్‌లో లాగిన్ ద్వారా పరిశీలించుకోవచ్చు. పరిశీలన పూర్తయిన తర్వాత లైసెన్సు దుకాణదారుడు నేరుగా అతడి సెల్‌ఫోన్‌కు పిడిఎఫ్ వస్తుంది. ప్రస్తుతం విత్తనాలు, ఎరువుల లైసెన్సులను మాత్రమే అందుబాటులో ఉండగా మరికొన్ని రోజుల్లో పురుగుమందుల లైసెన్స్ కూడా ఈవిధంగానే అమలు చేయనున్నారు.

# కంఠ మహేశ్వర స్వామి రూ.50,116 విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 26 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా గుడి నిర్మాణం చేస్తున్నామని చెప్పడంతో ఎమ్మెల్యే స్పందించి తన వంతు సహకారంగా రూ.50,116 ఆ గ్రామ గౌడ పెద్దలకు అందజేశారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ ఐక్యతతో గుడి నిర్మాణాన్ని



త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుండెపురి గౌడ పెద్దలు తదితరులు ఉన్నారు.

# నేటి యువతకు ఆధర్శం ధర్మభిక్షం

చండూరు/గట్టుపల్,26మార్చి,ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండల కేంద్రంలో కామ్రేడ్ బొమ్మగారి ధర్మభిక్షం 12వ వర్ధంతి గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మభిక్షం చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. రాజకీయాలకతీతంగా బడుగు బలహీన వర్గాల ప్రజలందరి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు మాదగాని సత్తయ్యగౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటి గౌడ్, బండారు శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దగోని నరేందర్‌గౌడ్,భీమగాని రవిగౌడ్, పెద్దగోని సత్తయ్య, పెద్దగోని దశరథ, బొల్లేపల్లి శివ, మాదగాని వంశి, బండారు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం సుఖ శాంతులతో చల్లగా ఉండాలి

## - ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

చింతలపాలెం మార్చి 26 ప్రభాతవార్త





నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం చల్లగా సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎల్లపుడు సంతోషంగా ఉండాలని ఆ దేవుణ్ణి ప్రార్ధించినట్లు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని గుడిమల్కాపురం గ్రామంలో శ్రీశ్రీభగవాన్ రామదూతస్వామి వారి ఆశీస్సులతో జరుగుతున్నశ్రీవేణుదత్త సువర్ణ లక్ష్మి వ్రతయాగ మహోత్సవంలో సువర్ణ లక్ష్మి దాంపత్యవ్రతయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూర్‌నగర్ అభివృధి ్ధలో ఇంకా వేగంగా ముందుకు వెళ్లాలని, అభివృద్ధిని అడ్డుకునే వారికి మంచి బుద్దిని ప్రసాదించేలా దీవించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలియజేశారు. వేణుదత్త సువర్ణలక్ష్మి దాంపత ్య వ్రత మహాయాగంలో పాల్గొన్న కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి ...-ప్రత్యేక పూజలలో పాల్గొన్న పద్మావతి మండలపరిధిలోని గుడిమల్కాపురంలో శ్రీజ్ఞానసాయి మందిరం 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీభగవాన్ రామదూతస్వామి వారి ఆశీస్సులతో జరుగుతున్న శ్రీవేణుదత్త సువర్ణ లక్ష్మి వ్రతయాగ మహోత్సవంలో సువర్ణ లక్ష్మి దాంపత్యవ్రతయాగంలో ఆదివారం టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రత్యేక పూజలలో పాలొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరు జ్ఞానసాయి ఆశీస్సులతో చల్లగా సుఖ సంతోషాలతో ఉండాలి అని వేడుకున్నట్లు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్టు గజ్జల శ్రీనివాస్‌కు జీవిత సాఫల్య పురస్కారం

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

రెండు దశాబ్ధాలుగా జర్నలిజంతో పాటు రచయితగా, గాయకుడిగా మంచి గుర్తింపు పొందిన సీనియర్ జర్నలిస్టు సామాజిక, ఆధ్యాత్మిక, రాజకీయ విశ్లేషకులు గజ్జల శ్రీనివాస్ జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆయనను జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎంపిక చేసింది. గజ్జల శ్రీనివాస్ తన జర్నలిజం ప్రయాణంలో ఎదురైన అనేక విషయాలను ప్రజల ముందుంచారు. తన ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. సమాజాన్ని పీడిస్తున్న మూఢ నమ్మకాలు, ఆచార వ్యవహారాలు, సామాజిక దోపిడిని తన కలం, గళంలో ఎండగట్టారు. సన్ నెట్ వర్క్ జెమిని న్యూస్, తేజ న్యూస్‌లో దశాబ్ధ కాలం పాటు పనిచేశారు. జెమిని న్యూస్ సిఇఓ కిరణ్, ప్రిన్సిపల్ ఎడిటర్ సాయిల సహకారంతో జర్నలిస్టుగా ఎన్నో చీకటి కోణాలను వెలికి తీశారు. నిస్వార్ధంతో పనిచేస్తున్న జర్నలిస్టుల జీవితాలు, వారి సమస్యలపై తన గళాన్ని వినిపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆపదలో ఉన్న రోగులకు బ్లడ్ డోనేట్ చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు



తెలుగు యూనివర్సిటీలో జానపద కళలు (ఎంఏ) చేసి ఆధ్యాత్మిక జానపద రంగంలో ఎన్నో పాటలు రాసి పాడారు. ఇలా ఎన్నో రంగాల్లో రాణించిన శ్రీనివాస్‌ను ఉగాది పురస్కారాల్లో భాగంగా సామాజిక చైతన్యం విభాగంలో ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘంఅధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తెలిపారు. త్వరలో వివిధ విభాగంలో మంచి గుర్తింపు పొందిన 25 మంది జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల్లో భాగంగా కొంత నగదు, ప్రశంస పత్రం లైఫ్ టైం అవార్డు అందజేస్తామని తెలిపారు.

# సక్ష్యం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం పెంపొందిస్తుంది

## - దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సక్ష్యం(సమదృష్టి క్షేమతా వికాస్ ఏవం అనుసంధాన్ మండల్) ఆధ్వర్యంలో ఆదివారం రోజు జిల్లా సక్ష్యం కార్యాలయంలో దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిభిరం ఏర్పాటు చేశాఆరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డివో జిల్లా అధికారిణి విజయలక్ష్మి హాజరయ్యారు. ముందుగా భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ప్రత్యేక కృత్రిక కాలు(జైపూర్ ఫూట్)





అందజేసి కార్యక్రమాన్ని సక్ష్యం చేపట్టడం అభినందనీయమన్నారు. దివ్యాంగులు ఎవరూకూడా దిగులుపడకుండా తమ స్వశక్తిని నమ్ముకుని అభివృద్ధి చేందేవిధంగా సబ్సీడీరుణాలు, శిక్షణ నైపుణ్యాలు పెంపొందించే ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం సక్ష్యం జిల్లా అధ్యక్షులు, కవి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు ఉప్పు కృష్ణంరాజు మాట్లాడుతూ సక్ష్యం దివ్యాంగులకు ఆత్మస్థైర్యం పెంపొందించే విధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిభిరంలో 30 మందికి పైగా దివ్యాంగులకు తమ శారీరక వైకల్యంకు సంబంధించిన కొలతలు తీసుకోవడం జరిగిందని, వీరందరికి నెల రోజుల్లో కృత్రిమ కాలు, కాలీపర్స్ ఉపకరణాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు, పంచగుడి మహేష్, కత్రోజి అశోక్, వెంకటేష్, కృత్రిమ అవయవాల రూపకర్త శ్యామ్, జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన దివ్యాంగులు, వారి సహాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనానికి బుల్లెట్‌పై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

బుల్లెట్ బండెక్కి వచ్చేత్తవా అంటూ లక్ష్మణచాంద మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఇంద్రకరణ్‌రఎడ్డి బుల్లెట్‌పై వచ్చి కార్యకర్తల్లో జోష్‌ను నింపారు. ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుతో తెలంగాణ సమగ్రాభివృద్ధి దిశలో పనిచేస్తుందన్నారు. రైతుల కరఎంటు కష్టాలు తీరాయి. సాగునీటి ప్రాజెక్టులు, నిరంతర కరెంటు సరఫరాతో రైతులకు కరెంటు, సాగునీటి కష్టాలు తీరాయన్నారు. రైతులు ఆర్థికంగా వృద్ధి చెదాలని అన్నదాతల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామన్నారు. రైతుబంధు, రైతుభీమా, పండించిన పంటకు గిట్టుబాటు ధర, కొనుగోలు కేంద్రాల ద్వారా చివరి ధాన్యపు గింజలను కొంటున్నా మన్నారు. వృద్ధులు, వికలాంగులు , ఒంటరి మహిళల, ఇలా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆసరా పింఛన్లు పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. విద్యా, ఆరోగ్యంలో గణనీయంగా అభివృద్ధి సాధించామని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, హాస్టల్ విద్యార్థులకుసన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి అన్నారు. రైతన్నకు బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. పంట నష్టంపై బీజేపీ రాజకీయం చేస్తుందని, పంటనష్టానికి రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంపైసా కఊడా ఇవ్వకుండా తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తున్న కేంద్రం తెలంగాణపై ఆది నుంచి కక్ష సాధింపుకు పాల్పడుతుందన్నారు. ప్రతిపక్షాలపై ఈడి, సిబిఐ, ఐటి దాడులు చేయిస్తుందన్నారు. పేపర్ లీకేజీతో సీఎం కేసీఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ నిరాధరణ ఆరోపణలు చేస్తుందన్నారు. ఆధారాలు ఉంటే బయటపెట్టి షీటుకు ఆధారాలు సమర్పించాలని, లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, ఎంపిపి అడ్వాల పద్మ రమేష్, పలువురు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, వారిపై ఘాటుగా దేశంలో ఎక్కడాలేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక టీఆర్ఎస్ పార్టీపై, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇకనైనా అభివృద్ధి పనులు చూసి ఊరుకోవాలని లేదంటే కంటి వెలుగు కార్యక్రమంలోనే ఉచిత కంటి అద్దాలు తీసుకుని అభివృద్ధి పనులను చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు నల్ల వెంకట్‌రాంరెడ్డి, డిసిసిబి వైస్ చైర్మెన్ రఘునందన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటి చైర్మెన్‌లు చిలుక రమణ, మండల ఇంచార్జి అల్లోల సురేంధర్‌రెడ్డి, ఎంపిపి అడ్వాల పదర్మ రమేష్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు అల్లోల గౌతంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బాసర అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ

*ముధోల్, ప్రభాతవార్త :*



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవుదినం కావడంతో, పంచమి ముహూర్త ఉండడంతో ఉదయం నుంచే భక్తులు పవిత్ర గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాస పూజలు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు దగ్గరలో ఉండడంతో విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల దృష్టా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కిక్‌బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన మంత్రి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జిల్లాస్థాయి కిక్ బాక్సింగ్ ఛాంపియన్ పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని, రోజు బాక్సింగ్ ట్రైనింగ్ చేయడం ద్వారా శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

# ఆల్ ఇండియా క్రీడల్లో ఆదివాసీ పీఈటీలు పాల్గొనడం అభినందనీయం

*తిర్యాణి ,ప్రభాతవార్త :*



ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ క్రీడల్లో భాగంగా మహారాష్ట్రంలోని పూ ణేలో ఆదివారం నుండి నిర్వ హించే క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం నుండి ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆరుగురు పీఈటిలు పాల్గొనడం అభినందనీయమని ఆదిఆసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెస్రం గంగారాం, జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్‌లు అన్నారు. క్రీడల్లో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీలు గుండం లక్ష్మణ్,పి. మంగవతి, కల్లూరి భద్రయ్య, నాగలక్ష్మి, రాఘవులు, కృష్ణమూర్తి పాల్గొన్నారని వీరు పథకాలు సాధించి ఆదివాసి యువకులకు ఆదర్శంగా నిలవాలని వారు ఆకాక్షించారు.

# సిపిఎం జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

సిపిఎం జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొట్ట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. బిజెపి మతం మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ చైతన్యం చేస్తూ ఈనెల 17వ తేదీన ప్రారంభమైన జనచైతన్య యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ తిరుగుతున్నారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర సరుకుల, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరిచే నిర్ణయం చేసిందని, దేశంలో మతోన్మాద భావజాలాన్ని వ్యాపించి చేయాలని కుట్ర చేస్తూ ప్రజల మధ్యన అనేక రకాల కులాల పేరుతో మతాల పేరుతో రెచ్చగొడుతూ ఐకత్యను



దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తే నిరంకుశంగా దాడులు చేస్తూ పరిపాలన సాగిస్తున్నారని, ఈ రాష్ట్రాల హక్కు లను హరించడం చేస్తున్నారని, ఇది బిజెపి చీకటి రాజకీయమని, రాజ్యాంగాన్ని బ్రష్టు పట్టించే కుట్ర బీజేపీ చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈనెల 23వ తేదీన అదిలాబాదులో ప్రారంభమైన జనచైతన్య యాత్ర ఈనెల 28వ తేదీ ఉదయం భువనగిరికి చేరుకుంటున్న సందర్భంగా మహోత్సవ చరిత్ర కలిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భువనగిరి ప్రాంత ఉద్యమానికి అన్ని తెచ్చిన కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి స్మారకర్థం భువనగిరిలో భావన నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా భావన ప్రారంభో త్సవం సందర్భంగా సిపిఎం ఆఫీస్ గ్రౌండ్‌లో గొప్ప బహిరంగ సభ నిర్వ హిస్తున్నామని, సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి, భీమనపల్లి మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, నాయకులు జనార్దన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మల్లయ్య, సమల బుచ్చిరెడ్డి, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రజలకు అవగాహన

**వలిగొండ ప్రభాతవార్త:**



భువనగిరి జోన్ డీసీపీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు వలిగొండ పోలీసుల ఆధ్వర్యంలో మండలంలో నెమలికాల్వ, గొల్నేపల్లి, జాలుకాలువ, గోకారం, వర్కట్‌పల్లి గ్రామాలలో దొంగతనాల నిర్మూలనపై ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లా డుతూ.. చైన్ స్నాచింగ్, ఇండ్ల తాళాలు పగులకొట్టి, సైబర్ క్రైం, నకిలీ బంగారం ఎర, బైక్ దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా అపరి చిత వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు గాని, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అంతే కాకుండా ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని, గ్రామాలలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీయం పార్టీ జనచైతన్య యాత్రను జయప్రదం చేయండి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణనే లక్ష్యంగా సీపీయం పార్టీ తలపెట్టిన జనచైతన్య యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. సీపీయం పార్టీ పాలడుగు గ్రామ శాఖ సమావేశం మండల కమిటీ సభ్యులు కొంపెల్లి ముత్తమ్మ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గుండు వెంకటనర్సు మాట్లా డుతూ .. మోడీ 8 ఏండ్ల పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను రోజు రోజుకు పెంచుతూ నిత్యావసర సరుకులపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేసి సామాన్య ప్రజలను కేంద్ర ప్రభుత్వం వేధిస్తుందని ఆయన విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి విద్యుత్ సవరణ బిల్లులు, కార్మిక చట్టాల రద్దు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీయం పార్టీ ఈ నెల 28న ఉదయం 9 గంటలకు చేరుకుంటుందని, ప్రజలకు అతీతంగా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ పాలుదుగు గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతగింజ సోమరాజు, వడ్డెపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, వెంటి యాదగిరి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశం


**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా ఆదివారం నిర్వ హించారు. ఈ వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలు వచ్చేటువంటి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మంచి గ్రేడ్ పాయింట్స్ తీసుకొని రావాలని, తలిదండ్రులకు, పాఠ శాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పిల్లలు పాఠశాలను వదిలి వెళుతున్నందుకు ఒకవైపు బాధ ఉన్నప్పటికీ మనం ముందుకు వెళ్లాల్సిందే కాబట్టి అన్నిటినీ దాటుకుంటూ దృఢనిశ్చయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానో పాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, 9వ, 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## బొమ్మగాని భిక్షంకు ఘననివాళి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న బొమ్మ గాని ధర్మభిక్షం దున్నేవాడికే భూమి తోపాటు గీసే వానికే చెట్టు నినాదమిచ్చి గీత కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన విప్లవ యోధుడు బొమ్మగాని బిక్షం గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు రంగ సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, సంఘం నాయకులు పరకాల నారాయణ గౌడ్, నాతి రాజు గౌడ్, బొడిగే వెంకటయ్య గౌడ్, మొలుగూరి నర్సయ్య గౌడ్, గుండెగానీ ఐలయ్య గౌడ్, పంజాల కృష్ణమూర్తి గౌడ్, బుడిద రాజు గౌడ్, చెరుకు విష్ణు గౌడ్, అలేటి నర్సయ్య గౌడ్, యువజన నాయకులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, పోతగాని మల్లేష్ గౌడ్, బుడిద శేకర్ గౌడ్, రంగ పరుషరాములు గౌడ్, తొండల అనిల్ కుమార్ గౌడ్, లోడి నరేష్ గౌడ్, పొన్నగాని సూర్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం 12వ వర్ధంతి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



కామ్రేడ్ ధర్మభిక్షం 12వ వర్ధంతిని మోత్కూరు గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా గీతా పరివార్ల సంఘం అధ్యక్షుడు చావల అంజయ్య ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చావల అంజయ్య మాట్లాడుతూ .. మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా గెలుపొంది పేద ప్రజలకు కల్లు గీత కార్మికులకు అనేక సంక్షేమ పథకాల కోసం నిర్విరామంగా పోరాడిన వ్యక్తి ధర్మభిక్షం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బీసు సత్తయ్య, ఉపాధ్యక్షులు మొదెళ్ళ కృష్ణ, కార్యదర్శి మొరిగాల రాజయ్య, కోశాధికారి ఎడ్ల చంద్రయ్య, డైరెక్టర్‌లు పులకర మల్లేశం, మరాటి నర్సయ్య, గనగాని ఆంజనేయులు, బైరు భిక్షం, గనగాని కృష్ణ, గనగాని నారాయణ, బీసు రాంబాబు, గొలుసుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలపై అవగాహన సదస్సు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్‌రెడ్డి, తుర్కపల్లి ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం శాంతి భద్రతలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతి భద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు ఆస్తు లకు రక్షణ కల్పిస్తూ, నేరాలు, దొంగ తనాలు, విధ్వంసాలు, జరగకుండా కాపాడేందుకే పోలీసులు ఉన్నారని, గ్రామ ప్రజలు పోలీసు వారికి సహకరించాలని, యువత మద్యపానానికి సాధ్యమైనంత వరకు దూరంగాఉ ఉంటూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎండా కాలంలో ఇంటి బయట పడుకునేటప్పుడు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురాస్కార్

**వలిగొండ, ప్రభాతవార్త :**



2023 సంవత్సరంలో భాగంగా జిల్లా స్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీ విభాగంలో మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామం ఎంపిక కావడం జరిగింది. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గుండగొని మైసయ్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పాల్గొని ఆ గ్రామసర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర్‌రెడ్డి, పాల్గొని ఆ గ్రామ సర్పంచ్ తుమ్మల వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మారం జలంధర్ రెడ్డిలకు షీల్డ్, సర్టిఫికెట్‌ను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిఆర్‌డిఓ, ఉపేందర్‌రెడ్డి, డీపీఓ సునందా, డిఎల్‌పి సాధన, ఎంపీఓ మజీద్, మండలం సూపరింటెండెంట్ వినోద్ రెడ్డి తదితరుల పల్గొన్నారు.

## టేకులసోమారంలో చలివేంద్ర ఏర్పాటు

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని టెకులసామారం గ్రామంలో అదే గ్రామానికి చెందిన చెగూరి మల్లేశం సౌజన్యంతో మల్లేశన్న యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం మల్లేశం ప్రారంభించి మాట్లాడుతూ.. వేసవి ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖల బాలరాజు, చెగూరి శంకర్, అజయ్, మోహన్, నారగోని రాజు, పాపయ్య, మురళి, బాలకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణానికి శ్రీరామలిఖిత తలంబ్రాలు

## బియ్యపు గింజలపై 7.52 లక్షల శ్రీరామనామాల లిఖింపు

## - తెలుగు రాష్ట్రాలలో 30 ఆలయాలకు అందజేత



నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త

ప్రస్తుత కంప్యూటర్ యుగంలో తెల్లకాగితంపై అక్షరాలు రాయడానికి అవస్థలు పడుతున్న తరుణంలో చలువాది మల్లి విష్ణువందన సూక్ష్మంగా ఉండే బియ్యపు గింజలపై శ్రీరామనామాలు లిఖించి శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు అందజేస్తూ శ్రీరామునిపై తన భక్తిని చాటుకుంటూ పలువురి అభినందనలు అందు కుంటు న్నారు. హై ద్రాబాద్‌లోని చందా నగర్‌కు చెందిన శ్రీరామభక్తురాలు చలు వాది మల్లివిష్ణువందన ఈనెల 30న శ్రీరామనవమి సందర్భంగా నేరేడుచర్లలోని అయోధ్య కోదండ రామాలయానికి రూ.5వేల శ్రీరామ నామతలంబ్రాలు ఆలయ ధర్మకర్త పాల్వాయి రమేష్ అనిత దంపతులకు అందజేశారు. అంతేగాకుండా నూతనంగా ని ర్మించిన గరిడేపల్లి మండలం ఎల్‌బి.నగర్ దేవాలయానికి రూ.3 వేలు, నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ని రామాలయానికి రూ.10వేల శ్రీరామ నామాల బియ్యపు గింజలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విష్ణువందన మాట్లాడుతూ తాను సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందించడం కోసం



యువతీ యువకులకు భగవ ంతుని పట్ల మక్కువ పెంచడం కోసం ప్రతి ఒక ్కరిలో దైవభక్తి పెంపొందాలనే లక్ష్యంతో బియ్యపు గింజలపై శ్రీరామ నామాలను 2016 నుండి లిఖిస్తున్నట్లు, ఇప్పటి వరకు 7లక్షల 52వేల 864 బియ్యపు గింజలపై మొక్కవోని దీక్షతో లిఖించానని, లిఖించిన బియ్యపు గింజలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలలోని సుమారు 30 ఆలయాలకు పైగా అందజేసినట్లు తెలిపారు. భద్రాచలంలో నిర్వహించే సీతారాముల కళా ్యణ మహోత్సవానికి రూ.1లక్ష, 1వేయి 116 శ్రీరామనామాల బియ ్యపు గింజలు అందజేసినట్లు మరో 36 వేల శ్రీరామ నామాల బియ్య పు గింజలను ఆం ధ్రప్రదేశ్‌లోని ఆళ్లగడ్డ, విజయనగరం, తెలంగాణలోని హైద్రాబాద్, కరీంనగర్ జిల్లాలోని 7 దేవాలయాలలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ ఉత్సవాలకు సిద్ధం చేసినట్లు అవికూడా త్వరలో ఆయా ఆలయాలకు అందజేయనున్నట్లు తెలిపారు. తాను ప్రతినిత్యం 10గంటలకు పైగా బియ్యపు గింజలపై శ్రీరామనామాలను లిఖిస్తూ రోజులో అత్యధిక కాలం ఆధ్యాత్మికానికి కేటాయిస్తున్నట్లు ఈ లిఖింపు చేసి ఆలయాలకు అందజేయడంపట్ల చాలా సంతృప్తిగా ఉందని పేర్కొన్నారు.

# మతోన్మాద బిజెపికి దేశంలో చోటు లేకుండా చేయాలి

## - సిపిఎం కేంద్ర కమిటి సభ్యుడు విజ్జుకృష్ణన్

నేరేడుచర్లటౌన్ మార్చి 26 ప్రభాతవార్త

మతోన్మాద బిజెపికి దేశంలో చోటు లేకుండా చేయాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు విజ్జుకృష్ణన్ పిలుపు నిచ్చారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్యయాత్ర ఆదివారం నేరేడుచర్లకు చేరిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని, ప్రతి ఒక ్కరికి పూర్తిస్థాయిలో ఇండ్లు నిర్మిస్తామని చేసిన వాగ్ధానాలు అమలుపరచడం లేదని విమర్శించారు. రైతులకు ఇష్టం లేని కేంద్ర ప్రభుత్వం చేసిన వ్యవసాయ చట్టాలను రైతుల దీక్షలకు తలొగ్గి రద్దు చేసిందని గుర్తు చేశారు. దేశ ఆస్తులను అప్పనంగా ఆదానీ, అంబానీకి తెగ నమ్ముతూ దేశ ప్రజల మీద పన్నులు వేస్తూ ప్రజలపై అధిక భారం మోపుతుందని విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిందన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు నిజాలు తెలియజేయడానికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రలు చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని 135 కోట్ల ప్రజల భవిష్యత్‌ను నిర్ణయించే మోడీ సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన అన్ని వర్గాల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని విచారం వ్యక్తం చేశారు. దేశంలో ఒకే పార్టీ, ఒకే పన్ను, ఒకే నాయకుడు ఉండే విధంగా మోడీ పరిపాలిస్తున్నాడని విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మెజార్టీ ఉన్నందున విపక్షాలు సైతం సహకరిస్తున్నందున చట్ట సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలని సూచించారు. 50వేల కోట్ల ఆస్తులు ఉన్న ఆదానీ నేడు 11 లక్షల కోట్లకు చేరుకున్నాడన్నారు. ప్రభుత్వ ఆస్తులన్నీ కార్పోరేట్ సరస్థలకు లీజుకిస్తూ దేశ ప్రజలకు తీరని నష్టం చేస్తున్నారని విమర్శించారు. వ్యతిరేకించే వారిని, ప్రజలచే ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చినపుడు 65 లక్షల కోట్లు అప్పు ఉంటే నేడు 145లక్షల కోట్లకు పెరిగిందని, ఒకవైపు అప్పులు పెంచుతూ, మరోవైపు దేశ సంపదను అమ్ముతున్నారని మండిపడ్డారు. పెద్ద నోట్లు రద్దు చేసిన మోడీ ఒక్క రూపాయి కూడా నల్లడబ్బు వెలికి తీయలేదని ఎద్దేవా చేశారు. మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీతో కలిసి పని చేయడానికి ప్రధాన కారణం మతోన్మాద బిజెపి ఓడించడానికే అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే నిలదీస్తామని అన్నారు. ఈ జన చైతన్యయాత్ర రథసారధి పోతినేని సుదర్శన్, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పోలిశెట్టి యాదగిరిరావు, కొదమగుండ్ల నగేష్, కె.అనంతప్రకాశ్, మండల కార్యదర్శి సిరి కొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరపతయ్య, పాతూరి శ్రీనివాసరావు, ఆనగంటి మీనయ్య, మర్రి నాగేశ్వరరావు, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.





# మరణమృదంగానికి మారు పేరు

## మహమ్మారి మాల్ కంకర రోడ్డు

మర్రిగూడ, మార్చి 26 ప్రభాతవార్త



హైద్రాబాద్ - విజయవాడ హైవే రోడ్డుపై నిత్యం సంభవించే ప్రమాదాలు, మరణాలను అధిగమించే విధంగా మహమ్మారి మర్రిగూడ - మాల్ రోడ్డు మరణమృదంగంగా మారింది. అనునిత్యం రోడ్డు ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నప్పటికీ అధికారులకు గానీ, ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లకు గానీ చెవిలో పేను కుట్టినట్లు కూడా లేదని ప్రయాణీకులు శాపనార్థాలు మిన్నంటుకుంటున్నాయి. గత సంవత్సరం ఇదే నెలలో రూ. 293.60 లక్షల ఆర్‌అండ్‌బి నిధుల మంజూరితో ఒకటిన్నర కిలోమీటర్ పొడవున దేవరకొండ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ ఈ రోడ్డు మరమ్మత్తుల కోసం శంఖుస్థాపన చేశారు. అధికార పార్టీకి చెందిన మంత్రి జగదీష్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కంకర పనులు చేసి కాంట్రాక్టర్ సదరు రోడ్డు నిర్మాణాన్ని వదిలేశారు. దీంతో ఈ రోడ్డుపైన ప్రమాదాలు, మృత్యుఘంటికలు 50కు పైగా జరిగాయంటే అతిశయోక్తి కాదు. మాల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న దేవరకొండ, ఇబ్రహీంపట్నం, మునుగోడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోలీసుల సెక్యూరిటీ వాహనాలలో ప్రయాణిస్తున్నారు తప్ప రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి వారికి దాపురించాలని ప్రయాణీకులు శాపనార్థాలు పెడుతున్నారు. నల్లగొండ జిల్లా ఆర్‌అండ్‌బి అధికారులు నిద్రావస్థ నుండి మేల్కొని తక్షణం బీటీ రోడ్డు వేయించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి: చేల్లం పాండురంగారావు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి(ఎంఆర్‌జి 05) ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న మాల్ ప్రాంతంలో అధ్వాన్నస్థితికి చేరిన రోడ్డును వెంటనే బీటీగా మార్చాలి. అధ్వాన్నస్థితికి చేరిన రోడ్డుతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి మరమ్మత్తుల కోసం గత కొన్నేళ్లుగా పోరాటాలు చేస్తున్నాం. ప్రభుత్వం వెంటనే రోడ్డు ఏర్పాటు చేసి వాహనదారులు, ప్రయాణీకుల ఇబ్బందులు తీర్చాలి. చేతులెత్తేసిన కాంట్రాక్టర్...కంకర రోడ్డు పనులు చేసి పెండింగ్‌లో ఉన్న బిల్లులను అందించేంత వరకు బీటీ రోడ్డు వేయలేమని కాంట్రాక్టర్ చేతులెత్తేసినట్లు ఆర్‌అండ్‌బి అధికారుల విశ్వసనీయ సమాచారం, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ నరసింహను ప్రభాతవార్త వివరణ కోరగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యాయని, వారం రోజుల్లోగా బీటీ రోడ్డు పనులు ప్రారంభించబడతాయని తెలిపారు. ప్రమాదాలు సంభవించడం సర్వసాధారణమని, ప్రజల్లో అవేర్‌నెస్ వచ్చేంత వరకు గ్రామపంచాయితీ నుండి కానీ, లోకల్ నాయకులు కానీ, పాఠశాల యాజమాన్యాలు కానీ వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు చేసుకోవడం సమంజసంగా ఉంటుందని ఉచిత సలహాలు ఇచ్చారు. అనుమతి లేకుండా స్పీడ్‌బ్రేకర్లు వేయరాదని నిర్లక్ష్య ధోరణిలో సమాధానం ఇచ్చారు.

# పురస్కారాల వెనుక సర్పంచ్‌ల కష్టం ఉంది

నల్లగొండ టౌన్, మార్చి 26 ప్రభాతవార్త

ఉత్తమ గ్రామపంచాయితీ పురస్కారాల వెనుక సర్పంచ్‌ల శ్రమ దాగి ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. దానికి కార్యదర్శుల సమన్వయం ఉన్నందునే త్వరితగతిన తెలంగాణ పురోగతి సాధించిందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతనే ఇంతటి అభివృద్ధికి మూలంగా మారిందని ఆయన కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పంచాయితీలకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయితీ పురస్కారాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముందెన్నడూ లేని అభివృద్ధి జరగడం ఒక ఎత్తు అయితే ఈ దఫా సర్పంచ్‌లుగా గెలిచి సేవలందించిన వారు అదృష్టవంతులు కావడం మరో ఎత్తు అంటూ ఆయన అభివర్ణించారు. సర్పంచ్‌లుగా ఎన్నిక కాకముందు ఆయా గ్రామాల పరిస్థితులు తాజాగా ఉన్న పరిస్థితులు అన్వయించుకుంటే అభివృద్ధిలో వచ్చిన మార్పు ఇట్టే తేలిపోతుందన్నారు. వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, అంతర్గత రహదారుల నిర్మాణం ఈ విషయాన్ని దృవీకరిస్తున్నాయన్నారు. దానికి తోడు మిషన్ కాకతీయతో చెరువులలో జలకళ ఉట్టి పడుతుండగా మిషన్ భగీరథతో తాగు నీటి కొరత మటుమాయం కావడం ఈ దఫా సర్పంచ్‌లుగా గెలిచిన వారి పదవీ కాలంలో వచ్చిన అభివృద్ధి అని ఆయన చెప్పుకొచ్చారు. అందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతనే ముఖ్య కారణమని ఆయన కొనియాడారు. నిధులు సకాలంలో రావడం లేదంటూ కొందరు చిల్లర నాయకులు అసత్య ప్రచారానికి దిగుతున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం అభివృద్ధిలో పురస్కారం పొందిన సర్పంచ్‌లు, అధికారులు మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్లు బండా నరేందర్‌రెడ్డి, గుజ్జా దీపిక యుగంధర్‌రావు, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రవీంద్రకుమార్, గాదరి కిషోర్‌కుమార్, భాస్కర్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లు వినయ్‌కృష్ణారెడ్డి, వెంకట్రావ్‌లు పాల్గొన్నారు.